## కావలెను
పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక



## కావలెను
పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను


ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



సంపుటి : 02 సంచిక :129 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, బుధవారం.02.04.2025 పేజీలు :8, వెల : రూ.4


## ప్రజలే ఫస్ట్ .. సమానంగా సంక్షేమం, అభివృద్ధి : చంద్రబాబు

వారసత్వంగా 10 లక్షల కోట్ల అప్పు
అమరావతికి పూర్వవైభవం తెస్తాం
గాడిలోపడ్డ పోలవరం-విశాఖ ఉక్కు
వచ్చే నెలలో తల్లికి వందనం ప్రారంభం
త్వరలోనే మెగా డీఎస్సీ నిర్వహిస్తాం
మే. జూన్ నెలల్లో మత్స్యకారులకు ?20వేలు ఇస్తాం
కొత్త గొల్లపాలెంలో పింఛన్లు అందజేసిన సీఎం చంద్రబాబు



బాపట్ల,పలనాడు జ్యోతి : సంక్షేమం అభివృద్ధి సమానంగా నిర్వహించి, వనరులను వినియోగించి సంపద సృష్టించి, పేదలకు ఖర్చుపెట్టి పేదరికం లేని సమాజాన్ని సృష్టించడమే తన జీవిత ఆశయమని సీఎం చంద్రబాబు అన్నారు. బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం కొత్త గొల్లపాలెం గ్రామంలో మంగళవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందించారు. అనంతరం ప్రజా వేదిక కార్యక్రమంలో ప్రసంగించారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు కొత్త గొల్లపాలెం గ్రామానికి ముఖ్యమంత్రి హోదాలో ఏ రాజకీయ పార్టీ నాయకుడు రాలేదని, చిన్నగంజాం మండలానికి మూడోసారి ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు విచ్చేశారని ఎమ్మెల్యే సాంబశివరావు కొనియాడారు. బాపట్ల కలెక్టర్ వెంకటమురళి మాట్లాడుతూ.. గ్రామంలో 996 మంది జనాభా ఉంటే 304 గృహాలు ఉన్నాయని 108 మందికి ప్రతినెల రు.68వేల రూపాయలు పింఛన్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. వారసత్వంగా తనకు అప్పు వచ్చిందని , ప్రస్తుతం ఆ అప్పు రు.10 లక్షల కోట్లని స్పష్టం చేశారు. అప్పులకు వడ్డీలు చెల్లించే బాధ్యత కూడా తనపై ఉందన్నారు. అయినా సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తామన్నారు.

పేదరికం లేని సమాజమే లక్ష్యం

“ఏప్రిల్ నుంచే పెంచిన పింఛన్లను లెక్కకట్టి అమలు చేస్తున్నాం, దివ్యాంగులకు రు.6 వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రు.33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు ?2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక నెల తీసుకోకపోతే.. రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని లబ్ధిదారులు 93,300 మంది ఉన్నారు. మిగుల్చుకోవాలంటే నెలకు 76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా 76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి” అని సీఎం చంద్రబాబు అన్నారు.

వచ్చే నెల లో తల్లికి వందనం..

తల్లికి వందనం మేలో ఇస్తామని, ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం మంజూరు చేస్తామని సీఎం అన్నారు. ఇక నుంచి నాలుగు నెలలకి ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తాం.. రైతుల పంటలకు గిట్టుబాటు ధర ఇస్తాం.. మే, జూన్ లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకి 20 వేలు ఇస్తామని వెల్లడించారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారు అని సీఎం ప్రశంసలు కురిపించారు. ఇక, మనకంటే ధనికమైన రాష్ట్రం తెలంగాణలో మనకంటే తక్కువ పింఛన్ ఉందన్నారు.. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానో విమర్శించే వాళ్లు కళ్లుండి చూడాలన్నారు.

అమరావతిని గాడిలో పెట్టాం

అమరావతి రాజధాని ని గాడిలో పెట్టాం.. 3,4 సంవత్సరాల్లో అమరావతి కి పూర్వ వైభవాన్ని తీసుకువస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని స్పష్టం చేశారు.. విశాఖ ఉక్కుని దివాళా తీయించారని ఫైర్ అయ్యారు.. కానీ, విశాఖ ఉక్కుకి 11 వేల కోట్లు నిధులు తీసుకువచ్చాం.. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడింది.. విశాఖ కి రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు.. గతంలో రోడ్లు గుంతల మయంగా మారాయి.. హాస్పిటల్ కి వెళ్ళాలంటే రోడ్డుపైనే డెలివరీ అయ్యే పరిస్థితి ఉండేదన్నారు.. ఇక, ఈ నెలలోనే డీఎస్సీ పూర్తి చేసి స్కూల్స్ ప్రారంభం అయ్యే నాటికి కొత్త టీచర్లను నియమిస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

కళ్లున్న వాళ్లకే తెలుస్తుంది

సంక్షేమం ఇవ్వలేదనే వాళ్లు కళ్లు ఉంటే చూడాలి. మనసుంటే మాట్లాడాలి అన్నారు చంద్రబాబు. మీ దగ్గరకు ఎవరైనా వచ్చి అడిగితే మనం ఇచ్చే పింఛన్ల సంగతి చెప్పండి.. అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు భోజనం అందిస్తున్నాం.. అమరావతి రాజధాని వస్తే మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి.. అమరావతిని మరో మూడేళ్లలో గాడికి పెడతాం.. అమరావతికి పూర్వవైభవం తెస్తాం.. నదుల అనుసంధానం చేయాలని పోలవరాన్ని గాడిలో పెడుతున్నాం.. వ్యవసాయం సజావుగా సాగుతుందన్నారు.. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అని పోరాడాం.. జనసేన, బీజేపీ నేతలతో కలసి మాట్లాడాం.. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడింది.. ఇలా పరిపాలన సమర్థవంతంగా చేస్తే ఏదైనా సాధ్యం అవుతుంది.. విశాఖ రైల్వే జోన్ వచ్చింది.. రోడ్లు మొత్తం బాగుచేసాం.. భవిష్యత్తులో రోడ్లు అద్దంలా చేస్తాం.. పిల్లల ఉద్యోగాల కోసం మెగా డీఎస్సీ.. స్కూల్ ఓపెన్ అయ్యే లోపు కొత్త టీచర్లను విధుల్లోకి తీసుకుంటాం.. చేనేత కార్మికులు, వడ్డెర, మత్స్యకారులు, నాయీ బ్రాహ్మణులు కోసం ఏం చేస్తే జీవితాలు బాగుపడతాయో ఆలోచన చేస్తున్నామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## నేడే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు .. విప్ జారీ చేసిన బిజెపి

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు బుధవారం లోక్‌సభ ముందుకు రాబోతోంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ బిల్లును ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. మరోవైపు, కాంగ్రెస్ సహా ఇతర ఇండియా కూటమి పార్టీలు ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయి. ముస్లింల హక్కుల్ని కాలరాసే బిల్లుగా అభివర్ణిస్తున్నాయి. ఈ బిల్లు ద్వారా వక్ఫ్ అపరిమిత అధికారాలను కట్టడి చేస్తామని బీజేపీ చెబుతోంది. ఇదిలా ఉంటే, వక్ఫ్ బిల్లు పార్లమెంట్ ముందుకు వస్తున్న తరుణంలో, బుధవారం ఉదయం రాహుల్ గాంధీ ఇండియా కూటమి నేతలతో సమావేశం కానుంది.

మరోవైపు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన ఎంపీలంతా రేపు సభకు హాజరు కావాలని ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. దీనికోసం బిజెపి తమ సభ్యులకు విప్ జారీ చేసింది. ఇక వక్ఫ్ బిల్లును అడ్డుకోవడానికి విపక్షాలు వ్యూహాలను రూపొందిస్తున్నాయి. ఇప్పటికే ఎస్పీ, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్, ఎంఐఎం వంటి పార్టీలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. గతేడాది పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో, జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు వక్ఫ్ బిల్లుపై చర్చించారు. దీంట్లో 14 సవరణల్ని ప్రవేశపెట్టారు. రేపు మధ్యాహ్నం లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తుంది. లోక్‌సభలో 8 గంటల పాటు చర్చించనున్నారు. ఆ తర్వాత రాజ్యసభకు పంపనున్నారు.

పార్లమెంట్‌లో బలాబలాలు..

పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లు పాస్ అవుతుందా..? అనే చర్చ ఇప్పుడు నడుస్తోంది.





అయితే, పార్లమెంట్‌లోని రెండు సభల్లో అధికార ఎన్డీయేకే బలం ఉంది. బిల్లు సులువుగా పాస్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. లోక్‌సభలో వక్ఫ్ బిల్లుకు 298 మంది ఎంపీల మద్దతు ఉంది, వ్యతిరేకంగా 233 మంది ఉన్నారు. తటస్థంగా 11 మంది ఎంపీలు ఉన్నారు. ఇక రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా 122 మంది ఎన్డీయే సభ్యుల మద్దతు ఉండగా, వ్యతిరేకంగా ఇండీ కూటమికి చెందిన 116 మంది ఎంపీలు ఉన్నారు. ఎలా చూసినా, కూడా ప్రతిపక్షాలు వాకౌట్ చేయడం తప్పితే, బిల్లును అడ్డుకునే అవకాశమే కనిపించడం లేదు.

## మయన్మార్ లో 27000 దాటిన మృతుల సంఖ్య- డెత్ టోల్ మరింత పెరిగే అవకాశం!

మయన్మార్,పలనాడు జ్యోతి : మయన్మార్‌లో మృత్యువు విలయ తాండవం చేస్తోంది. భూకంపం విలయంలో మరణించిన వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ పెను విపత్తు కారణంగా ఇప్పటి వరకు మరణాల సంఖ్య 2700 దాటినట్లు మయన్మార్ సైనిక ప్రభుత్వం వెల్లడించింది. ఈ సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తోంది. మరోవైపు శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. భూకంప బాధితులకు తక్షణమే ఆహారం, నీరు, నివాసం అందించాల్సిన అవసరం ఉందని రెస్క్యూ బృందాలు వెల్లడించాయి.

మరణాల సంఖ్య రెట్టింపు అయ్యే ఛాన్స్!

గతవారం సంభవించిన రెండు భారీ భూకంపాలు కారణంగా మయన్మార్లో మృత్యువు విలయ తాండవం చేస్తోంది. సహాయక చర్యలు ప్రారంభించినప్పటి నుంచి ఎక్కడ చూసినా మృతదేహాలే కనిపిస్తున్నాయి. భూవిలయం కారణంగా సంభవించిన మరణాల సంఖ్య 2,700 దాటినట్లు మయన్మార్ సైన్యాధ్యక్షుడు జనరల్ మిన్‌ఆంగ్ హయింగ్ ప్రకటించారు. మరో 4,521 మంది గాయపడగా, 441 మందికి పైగా ఆచూకీ ఇంకా తెలియరాలేదని పేర్కొన్నారు. ప్రధానంగా ఈ మరణాలు మయన్మార్ దేశ రాజధాని నేపిడా, రెండో అతిపెద్ద నగరమైన మాండలే నుంచి ఉన్నట్లు తెలుస్తోంది. రెస్క్యూ బృందాలు ఇంకా అనేక భూకంప ప్రభావిత ప్రాంతాలకు




చేరుకులేదని మరణాల సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉందని అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ భూవిలయానికి సంబంధించి మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గత శుక్రవారం (మిగతా 2లో)

## ఉపాధి హామీ పనుల్లో ఆగని దొంగ మస్టర్ల దందా - వేతనాల సొమ్ము స్వాహా

అమరావతి, పలనాడు జ్యోతి : ఉపాధి హామీ పనుల్లో దొంగ మస్టర్ల దందా ఆగడం లేదు. చేయని పనులకు డబ్బులు తీసుకునే వారు కొందరైతే, ఎక్కువ మస్టర్లు చూపించి ప్రజాధనాన్ని లూటీ చేసేవారు మరికొందరు. వైఎస్సార్సీపీ హయాంలో అక్రమాలకు అలవాటు పడిన కొందరు అధికారులు ఇంకా అదే ధోరణి కొనసాగిస్తున్నారనే ఆరోపణలున్నాయి.



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు 9 నెలలుగా కూటమి ప్రభుత్వం కళ్లెం వేస్తున్నా అడ్డగోలు పనులకు అలవాటుపడిన కొందరు మాత్రం తీరు మార్చుకోవటం లేదు. కూలీల పేర్లతో బోగస్ మస్టర్లు వేసి వేతనాల సొమ్ము స్వాహా చేస్తున్నారు. చేయని పనులకు కూడా రికార్డులు సృష్టించి నిధులు జేబుల్లో వేసుకుంటున్నారు. నిఘా బృందాలు ఇటీవల కొన్ని జిల్లాల్లో చేసిన ఆకస్మిక తనిఖీల్లో అనేక అక్రమాలు వెలుగు చూశాయి. వైఎస్సార్సీపీ హయాంలో రూ. 250 కోట్ల ఉపాధి హామీ నిధులు దుర్వినియోగమైనట్లు కూటమి ప్రభుత్వం గుర్తించింది.కొందరు మండల స్థాయి అధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకూ ఉపాధి హామీ పథకంలో కుమ్మక్కై నిధులు స్వాహా చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లు సైతం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కృష్ణా, నెల్లూరు, చిత్తూరు, పల్నాడు జిల్లాల్లో 50 మందితో పని చేయించినట్లు చూపించిన చోట 10 మందికి దొంగ మస్టర్లు వేశారు. కృష్ణా జిల్లాలోని కొన్ని పంచాయతీల్లో అసలు పనే చేయకపోయినా కూలీలు హాజరైనట్లుగా రికార్డులు సృష్టిస్తున్నారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం వావిలాలతోట పంచాయతీలో ఏకంగా 158 బోగస్ మస్టర్లు వేశారు. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం సంకురాత్రిపాడు, సాతులూరు పంచాయతీల్లో పనులు రికార్డుల్లోనే కనిపిస్తున్నాయి.2014-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పనులకు సంబంధించి వివిధ జిల్లాల్లో రూ. 15 కోట్ల 456 లక్షల రూపాయల మేర రికార్డులు లేనట్లు సామాజిక తనిఖీల్లో తేలింది. ప్రకాశం జిల్లాలో అత్యధికంగా రూ. 2 కోట్ల 26 లక్షలు, సత్యసాయిలో కోటి 91 లక్షలు, చిత్తూరులో కోటి 35లక్షలు, అల్లూరి జిల్లాలో కోటి 13 లక్షల విలువైన పనులకు సామాజిక తనిఖీల్లో రికార్డులు చూపలేదు.

## ఏపీలో కొత్త రేషన్ కార్డులపై బిగ్ అప్డేట్


అమరావతి, పలనాడు జ్యోతి : ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నామని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. ఇవాళ(మంగళ వారం) మంత్రి నాదెండ్ల మనోహర్ ఏపీ సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

24 గంటల్లోపు నగదు జమ..

ఇవాల్టి నుంచి దీపం 2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నట్లు చమురు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 35 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు ఒక భరోసా ఇస్తూ వారికి 24 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ చేశామని అన్నారు. రూ.8 వేల 279 కోట్లు ధాన్యం కొనుగోలు చెల్లింపులు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

రేషన్ బియ్యం స్మగ్లింగ్..

5 గోదాముల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యం నిల్వ చేసి ప్యాకింగ్ చేయిస్తున్నామని తెలిపారు. రబీలోనూ ఖరీఫ్ బియ్యం కొనుగోలు కొనసాగుతుందని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగానే వ్యవహరిస్తున్నామని అన్నారు. పీడీ యాక్టులోనూ రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను చేర్చామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.1600 కోట్లతో ఎండీయూలు కొనుగోలు చేసి దుర్వినియోగం చేసిందని ఆరోపణలు చేశారు. ఎండీయూల కొనుగోలు ఓ పెద్ద కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు.దీనిపై విచారణ జరుగుతోందని.. త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు.




జగన్ ప్రభుత్వంలో అవినీతి..

గత జగన్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లలో కూడా అవినీతి జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. రైతులు ధాన్యాలను అమ్ముకునేందుకు మిల్లుల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చే పరిస్థితి ఉందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లల్లో వాట్సాప్ , జీపీఎస్‌లను సాంకేతికంగా ఉపయోగిస్తున్నామని తెలిపారు. రైతులే వారికి నచ్చిన మిల్లుల వద్ద ధాన్యం అమ్ముకునేలా అవకాశం కల్పించామని చెప్పారు. ఈ సీజన్‌లో చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మాటిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాదిరిగా ధాన్యం కొనుగోలు చేయలేదని అన్నారు. రబీ సీజన్‌లో రైతులకు ఒక భరోసా కల్పిస్తూ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

రైతు సహాయక కేంద్రాల ఏర్పాటు...

రబీలో 13 లక్షలు 50 వేల మెట్రిక్ టన్నులు పంట వస్తుందని అంచనా వేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సివిల్ సప్లై నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా 2900 రైతు సహాయక కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 12 వేల మంది సిబ్బంది అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపం 2 పథకం అమలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

రెండో సిలిండర్ బుక్ చేసుకోండి..

ఈ నెల ఒకటో తేదీ నుంచి దీపం 2 పథకం కింద రెండో సిలిండర్ బుక్ చేసుకోవచ్చని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు దీపం 2 పథకం అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధార్‌తో ఈ కెవైసీ లింక్ చేసుకోవాలని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో వాహనాల కొనుగోళ్లలో కూడా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 44 వేల 394 ప్రభుత్వ పాఠశాలలకు సూపర్ ఫైన్ బియ్యాన్ని మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

## ఏపీలో కటిక పేదరికం నుంచి బయటపడేది వీళ్లే.. ఆ గ్రామంలో పీ4 లబ్ధిదారుల పేర్లను ప్రకటించిన చంద్రబాబు

అమరావతి,పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పీ-4 జీరో పావర్టీ అనే ప్రోగ్రామ్‌కు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రోగ్రాం కింద ఎంపిక చేసిన వారిలో పది మంది పేదల పేర్లను ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఆయన లబ్ధిదారుల పేర్లను ప్రకటించడం ఇదే మొట్టమొదటిసారి. బాపట్ల జిల్లా చినగంజాం మండలం కొత్త గొల్లపాలెంలో ఇవాళ పర్యటించిన చంద్రబాబు ఆ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక గ్రామంలో పీ4లో గుర్తించిన పది మంది పేర్లను చంద్రబాబు ప్రకటించి, వారి జీవన స్థితిగతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పేదరికంతో బాధపడుతూ, కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తూ క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న ఓ మహిళ ధీన పరిస్థితి గురించి తెలుసుకుని చంద్రబాబు నాయుడు తెలుసుకున్నారు. ఆమె క్యాన్సర్ వైద్యానికి ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేసి వెంటనే నిధులు రిలీజ్ చేయాలని కలెక్టర్ కు చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పీ4లో పేదలను దత్తతకు తీసుకున్న సంపన్నుల్లో ఎవరైనా మధ్యలో చేతులెత్తేస్తే వారి స్థానంలో మరొకరు వస్తారు తప్ప తన పీ4 యజ్ఞం మాత్రం ఆగదని తెలిపారు. రాష్ట్రంలో మాటలు చెప్పి కొన్ని రాజకీయ పార్టీలు తనను విమర్శిస్తున్నాయని చెప్పారు. వారికి చేతనైతే 100 మందిని దత్తత తీసుకుని వారి జీవితాలు బాగుచేయాలని అన్నారు. అలాచేస్తే, శాలువా కప్పి మెడలో పూలమాల వేసి సత్కరిస్తానని తెలిపారు.


పీ4 ప్రోగ్రాంలో ఫార్మా కంపెనీ అధినేత విక్రం

పీ4 ప్రోగ్రాంలో పేదలను దత్తత తీసుకునేందుకు ఫార్మా కంపెనీ అధినేత విక్రం నాగేశ్వరరావు ముందుకు వచ్చారు. ఇంజనీరింగ్ చదవాలనే కోరిక ఉన్న ఓ పేద 9వ తరగతి విద్యార్థిని చదివించడంతో పాటు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆదుకునే బాధ్యతను ఆయన తీసుకున్నారు.

ఎడిటర్ : రాముశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక


# పింఛన్లు తీసుకోవడం ప్రజల హక్కు - గౌరవంగా ఇవ్వాలి: సీఎం చంద్రబాబు

బాపట్ల, పలనాడు జ్యోతి : వైఎస్సార్సీపీ హయాంలో నొక్కిన బటన్లన్నీ కూటమి ప్రభుత్వమిచ్చే పింఛన్లతో సమానమని సీఎం చంద్రబాబు అన్నారు. బాపట్ల జిల్లా చినగంజాం మండలం కొత్త గొల్లపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ప్రజాసేవలో పింఛన్ డబ్బులు ఇచ్చే కార్యక్రమం చేపట్టానని తెలిపారు. కలెక్టర్, మంత్రులు, కిందిస్థాయి సిబ్బంది వరకు ప్రజల వద్దకు రావాలని ప్రజలే ముందు ఆ తర్వాతే మిగతా పనులని తెలిపారు. ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పని చేస్తున్నానని సీఎం అన్నారు. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలో చెప్పానని ఆ మాట ప్రకారం ముందుకెళు న్నామని వివరించారు. ఏప్రిల్ నుంచే పెంచిన పింఛన్లు అమలు చేస్తున్నామని దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్లు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నామని కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోందని అన్నారు. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోందని స్పష్టం చేశారు. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతోనే: పింఛన్ల రూపంలో రాష్ట్రవ్యాప్తంగా నెలకు రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదని కానీ ఇప్పుడు ఒక నెల తీసుకోకపోతే 2 లేదా 3ల నెలలో తీసుకునే అవకాశం కల్పించామని అన్నారు. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారని ఆ డబ్బును మిగుల్చుకోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుందని కానీ పేదలకు



అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నామని స్పష్టం చేశారు. పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతుందా? లేదా? తెలుసుకుంటున్నాను. పింఛన్లు తీసుకోవడం ప్రజల హక్కు దానిని గౌరవంగా ఇవ్వాలని చెబుతున్నాం. నెలలో తొలిరోజే 98 శాతం పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. సంక్షేమం ఇవ్వలేదనేవారు కళ్లుంటే చూడాలి, మనసుంటే ఆలోచించాలి. ఎవరైనా వచ్చి ఏమిచ్చారని అడిగితే ధైర్యంగా చెప్పి నిలదీయాలి. ఇంక రాబోయే రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలు ప్రజలకు వస్తాయి.- చంద్రబాబు, ముఖ్యమంత్రి

# వన జీవులపై బుల్డోజర్లు! కంచెను చెరపడితే వినాశనమే

- అభివృద్ధి పేరుతో విధ్వంసం వద్దు
- వర్సిటీ భూముల్లో అటవీ ప్రాంతం
- చెరువులు, కుంటలతో నీటి లభ్యత
- వన్య ప్రాణులకు నెలవుతుగా హెచ్‌సీయూ
- వనాలను నరికేసి నవ నాగరికత తెస్తారా?
- అటవిక చర్యలు వద్దంటున్న విద్యార్థులు
- 700కు పైగా పూలజాతి మొక్కలు
- 200కు పైగా పక్షి జాతుల నిలయం
- 15 జాతుల సరీసృపాలున్నయ్
- 10 జాతుల క్షీరదాలు కనిపించకుండా పోయే ప్రమాదం
- హరితవనం కాస్త.. కాంక్రీట్ జంగిల్‌గా మారిపోతుంది
- ప్రభుత్వం తీరుపై స్టూడెంట్స్ తిరుగుబాటు
- యూనివర్సిటీ భూముల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడాలి

హైదరాబాద్, పలనాడు జ్యోతి : కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని ప్రైవేటు సంస్థలకు వేలం వేయాలని టీజీఐఐసీ రంగం సిద్ధం చేసింది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఈ వేలం ప్రక్రియను వ్యతిరేకిస్తూ ఆందోళన బాటపట్టారు. ఈ భూమి తమదేనని ఇటు తెలంగాణ సర్కారు.. అటు కేంద్రీయ విశ్వవిద్యాలయం అధికారులు వాదనలకు దిగారు. ఈ లోపులోనే రాత్రి పగలు తేడా లేకుండా దాదాపు వందలాది ఎక్స్‌కవేటర్లతో ఆ భూములను చదును చేసే ప్రక్రియను సర్కారు ముమ్మరం చేసింది.

50 ఎకరాల్లో చెట్లు, పుట్టల తొలగింపు..

చెట్లను తొలగించే పనిలోభాగంగా వందలాది బుల్డోజర్లను ప్రభుత్వం దించింది. ఇప్పటికే 50 ఎకరాల్లో తుప్పలు.. మొక్కల్ని తుంచేసింది. ఈ ప్రక్రియపై విద్యార్థులు ఆందోళనబాట పట్టారు. ఇక బీఆర్ఎస్, బీజేపీ రంగంలోకి దిగాయి. వర్సిటీకి, విద్యార్థులకు మద్దతు పలికాయి. వేలాన్ని ప్రభుత్వం వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే, ఆ భూములు ప్రభుత్వానివేనంటూ టీజీఐఐసీ ఆధారాలను బయటపెట్టింది. ఈ భూములను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హెచ్‌సీయూ స్వాధీనం చేసిందని, దానికి బదులుగా వర్సిటీకి సర్కారు 397 ఎకరాలను బదలాయించిందని స్పష్టం చేసింది. దీనిపై అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్ సంతకం చేశారని తెలిపింది. సంబంధిత కాపీలను ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) విడుదల చేసింది. అయితే.. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని టీజీఐఐసీ చేసిన ప్రకటనను హెచ్‌సీయూ రిజిస్ట్రార్ ఖండించారు. దీంతో ఇప్పుడు ఈ అంశం చర్చనీయంగా మారింది.

ఇదొక అభయారణ్యం

ఇప్పటికే అభివృద్ధిలో భాగనగరం విశ్వనగరి దిశలో దూసుకుపోతోంది. కాంక్రీట్ వనాలు విస్తరిస్తున్నాయి. పచ్చదనం కడసారి చూపునూ నోచుకోలేని దైన్య స్థితి చేరింది. పదేళ్ల కింద నాటిన హరితహారం మొక్కల్లో కొన్ని పెరిగితే.. ఇంకొన్ని రాలిపోయాయి. ఇక.. సున్నిత పర్యావరణ ప్రాంతాల్లో కీలకంగా మారింది హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఒక భాగం.. కాగా వాణిజ్య అభివృద్ధి పేరిట ఈ భూములపై బుల్డోజర్ దాడి జరుగుతోంది. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం వేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కేంద్రీయ విశ్వవిద్యాలయం పరిధిలో పర్యావరణ సమతుల్యతకు ముప్పు తప్పని స్థితి ఏర్పడిందని, హైదరాబాదీ ఊపిరితిత్తులు శల్యం కావటం తథ్యమని పర్యావరణ ప్రేమికులు గగ్గోలు పెడుతున్నారు. అనేక పక్షి జాతులు, క్షీరదాలు, ఔషధ మొక్కలకు ఈ 2,324 ఎకరాల విస్తీర్ణం ఓ అభయారణ్యంగా ఉందని చెబుతున్నారు.

జీవ వైవిధ్యానికి ఆలవాలం..

విశ్వవిద్యాలయ పరిశోధకుల సమాచారం మేరకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్ లో 700కు పైగా పుష్పించే మొక్కలు, 10 జాతుల క్షీరదాలు, 15 జాతుల సరీసృపాలు, 200కు పైగా పక్షి జాతులకు నిలయం. అంతేకాకుండా వంద కోట్ల ఏళ్ల నాటి రాతి నిర్మాణాలు కూడా ఉన్నాయి. సాధారణంగా కనిపించే క్షీరదాలలో మచ్చల జింకలు, అడవి పందులు, ముళ్లపందులు, కుందేళ్లు ఉన్నాయి. వేటతో పాంగోలిన్లు ఇప్పటికే అదృశ్యమయ్యాయి. సరీసృపాలలో, రస్సెల్స్ వైపర్, కోబ్రా, ఇండియన్ రాక్ పైథాన్, ఇండియన్ క్రైట్స్, మానిటర్ బల్లి ఇంకా క్యాంపస్‌లోనే ఉన్నాయి. ఇక విశ్వవిద్యాలయ జీవ వైవిధ్యంలో 200కు పైగా పక్షి జాతులు ఉ న్నాయి, వాటిలో చాలా వలస పక్షులు అంతరించిపోతున్నాయి, వీటిలో రాబందులు, గద్దలు , కొంగలు, కార్మోరెంట్స్, హెరాన్లు, ఐబిస్, ఫ్లెమింగోలు, ఇండియన్ పిట్ట , పెలికాన్లు ఉన్నాయి. హిమాలయాల నుంచి వలస వచ్చే అరుదైన పక్షి వెర్డిటర్



ఫ్లైక్యాచర్‌ను ఈ క్యాంపస్‌లో పక్షుల పరిశీలకులు, వన్యప్రాణుల ఔత్సాహికులు గుర్తించారు. ప్రధానంగా రెండు నీటి వనరులు నెమలి సరస్సు, గేదెల సరస్సుతో పాటు వన్యప్రాణులకు దాహార్తి తీర్చే మరో మూడు చెరువులపై ఇప్పుడు బుల్డోజర్ కరాళ నృత్యం చేయడం పర్యావరణానికి ముప్పుగా మారనుంది.

అద్భుత ఔషధాల చిరునామా..

వర్సిటీ ప్రాంతంలోని వనాల్లో అనేక ఔషధ, సుగంధ మొక్కలు పరిశోధకులు, శాస్త్రవేత్తలకు ప్రధాన ఆధారం. ప్రత్యేక ఆసక్తికి కీలకం. అలాంగియం సాల్విఫోలియం (బీపీని తగ్గించే లక్షణాలను కలిగి పేగుల పెరిస్టాల్టిక్ కదలికను పెంచుతుంది), ఆండ్రోగ్రాఫిస్ పానికులాటా నీస్ (కాలేయాన్ని సరిదిద్దడంలో రక్షించడంలో సమర్థవంత ఆయుర్వేద వైద్యం) ఇవి కాకుండా విశ్వవిద్యాలయంలో అనేక ఔషధ మొక్కలు న్నాయి. ఈ క్యాంపస్ ఒక పురాతన శిలా నిర్మాణం మష్రూమ్ రాక్ కు నిలయంగా ఉంది, ఇది దక్కన్ భౌగోళిక చరిత్రకు చిహ్నంగా ఉద్భవించింది. ఈ క్యాంపస్‌లోని జంతుజాలాన్ని పరిశీలిద్దాం, నెమలి, మచ్చల జింక, నక్షత్ర తాబేలు. ఫ్లాప్ పెంకులు, అడవి పందులు, చెవుల పిల్లి, కుందేలు, బూడిద రంగు ముంగిస, ముళ్లపందులు, మానిటర్ బల్లులు, కొండశిలువ, బోవా పాములు, నాగుపాము, రస్సెల్స్ వైపర్ , కట్లపాము వంటివి ఉన్నాయి.

రెండు వందల కోట్ల ఏళ్లనాటి శిల..


సొసైటీ టు సేవ్ రాక్స్ కార్యదర్శి ఫ్రాక్ క్వాడర్ వాదన ప్రకారం.. హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పుట్టగొడుగుల శిల నిర్మాణం, కనీసం 200 కోట్ల సంవత్సరాల నాటిది. ఈ శిల భూమి పొర నుండి ఏర్పడిందని ఫ్రాక్ చెప్పారు. "ఇది హైదరాబాద్‌లోని ప్రత్యేకమైన శిల నిర్మాణాల్లో ఒకటి. పుట్టగొడుగుల శిలలను రక్షించి, ప్రకృతి దృశ్యాలు తీర్చిదిద్దుతామని టీజీ హెచ్ సీ తెలియజేసింది" అని ఆమె వివరించారు. ఈ శిల చుట్టూ ఉన్న ఏదైనా నిర్మాణ కార్యకలాపాలు పురాతన నిర్మాణానికి ముప్పుగా మారవచ్చు. నిర్మాణాలతో పెద్ద ఎత్తున కంపనాలతో శిల చెదిరిపోయే అవకాశం ఉంది. పుట్టగొడుగుల శిల చుట్టూ ఎటువంటి నిర్మాణ కార్యకలాపాలు జరగకుండా చూసుకోవాలి" అని ఆమె స్పష్టం చేశారు.

కట్టడాలతో పెను ప్రమాదమే..

చికాగో నార్త్ వెస్టన్ యూనివర్శిటీ పరిశోధన సహచరుడిగా పనిచేస్తున్న పూర్వ విద్యార్థి వ్యవస్థాపకుడు వైల్డ్‌లెన్స్ డాక్టర్ రవి జిల్లాపల్లి, ఈ భూమిలో ఏదైనా కార్యకలాపాలు కాలుష్యాన్ని పెంచుతాయని అన్నారు. ఫ్లెమింగోలు , వెర్డిటర్ ఫ్లైక్యాచర్ వంటి వన్యప్రాణుల వలస పక్షులను ప్రభావితం చేస్తాయని వాదిస్తున్నారు. ఇది విశ్వవిద్యాలయం మొత్తం గొప్ప జీవవైవిధ్యాన్ని నాశనం చేస్తుందన్నారు.

# యుపిలో ఇళ్ల కూల్చివేతలపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ :పలనాడు జ్యోతి: బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేసిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. యుపి ప్రభుత్వం, ప్రయాగ్‌రాజ్ డెవలప్మెంట్ అథారిటీ చేపట్టిన చర్యలు అమానవీయంగా, అక్రమంగా ఉన్నాయని కోర్టు తీవ్రంగా ఖండించింది. జస్టిస్ అభరు ఎస్ ఓకా, ఉజ్వల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం.. ఇళ్ల కూల్చివేత కార్యక్రమాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. యూపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరు తమ అంతరాత్మను షాక్‌కు గురిచేసినట్లు సుప్రీంకోర్టు తెలిపింది. నివాస హక్కు అనేది ఒకటి ఉందని, దీని కోసం కనీస చట్టాలను పాటించాలని సుప్రీం ధర్మాసనం చెప్పింది. ఇళ్లు కోల్పోయిన వారికి తక్షణమే ఆరు వారాల్లోగా పది లక్షల నష్టపరిహారాన్ని ఇవ్వాలని కోర్టు ఆదేశాలను జారీ చేసింది. కాగా, గతంలో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన బుల్డోజర్ చర్యలను అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా విమర్శించింది. ఎటువంటి లీగల్ చర్యలు చేపట్టకుండా ఇళ్లను కూల్చడం సమంజసం కాదని పేర్కొన్నది. గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్‌తో లింకు వారికి చెందిన ఇళ్లు అని తప్పుడు భావనతో కూల్చివేతలకు పాల్పడినట్లు పిటీషనర్ తరపున న్యాయవాది ఆరోపించారు. 2023లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్‌ను హతమార్చిన విషయం తెలిసిందే. అడ్వకేట్ జుల్ఫికర్ హైదర్, ప్రొఫెసర్ అలీ



అహ్మద్‌తో పాటు ఇతరులు వేసిన పిటీషన్‌పై ఈరోజు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఇండ్ల కూల్చివేతలను ప్రశ్నిస్తూ దాఖలైన పిటీషన్‌ను అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది.

మొదటి పేజీ తరువాయి

# మయన్మార్ లో 2700 దాటిన మృతుల సంఖ్య- డెత్ టోల్ మరింత పెరిగే అవకాశం!

సంభవించిన భూకంపం కారణంగా మాండలే నగరంలోని ఓ ప్రీ స్కూల్ కూప్పకూలి 50 మంది చిన్నారులు సహా మరో ఇద్దరు టీచర్లు మరణించినట్లు ఐరాస వెల్లడించింది.

రెస్క్యూ ఆపరేషన్

మరోవైపు శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. స్వదేశీ బృందాలతో కలిసి విదేశీ సహాయక బృందాలు పెద్ద ఎత్తున రెస్క్యూ ఆపరేషన్లను నిర్వహిస్తున్నాయి. జాగిలాలతో కలిసి శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు అవిశ్రాంతంగా పని చేస్తున్నాయి. దెబ్బతిన్న టెలికమ్యూనికేషన్ వ్యవస్థ, తెగిపోయిన రవాణా సంబంధాల కారణంగా సహాయక బృందాలు అనేక భూకంప ప్రభావిత ప్రాంతాలకు చేరుకోలేకపోతున్నాయి. అటు ఆహారం, తాగునీరు, మందులు కోసం భూకంప బాధితులు అలమటిస్తున్నారు. తమ నివాసాలు పూర్తిగా ధ్వంసమవ్వడంతో చాలా మంది ప్రజలు రోడ్లపై వేసుకున్న అరకొర టెంట్లలో కాలం గడుపుతున్నారు. ఆహారం, నీరు కోసం సహాయక బృందాల వాహనాల వద్ద పెద్దఎత్తున ప్రజలు బారులు కడుతున్నారు. ఒక్కో వాహనం వద్ద దాదాపు కిలోమీటర్ మేర క్యూ లైన్ ఉంటోంది. బాధితులకు తక్షణమే కనీస అవసరాలు అందించాల్సిన అవసరం ఉందని ఐరాస వెల్లడించింది. అటు క్షతగాత్రుల కోసం రష్యా వైద్య బృందాలు రంగంలోకి దిగాయి. అత్యవసర రోగులకు చికిత్స అందించేందుకు మాండలేలోని స్టేడియంలో 10 తాత్కాలికి గుడారాలను రష్యా వైద్యుల బృందం ఏర్పాటు చేసింది.

# కుప్ప కూలిన స్టాక్ మార్కెట్ రూ.13 లక్షల కోట్ల సంపద ఆవిరి

**భారీ నష్టాలతో మదుపర్లకు కుదుపు**
**ట్రంప్ ప్రతికార టారిఫ్ తో షేర్స్ భారీగా పతనం**
**ఐటి నుంచి బ్యాంక్ షేర్ల వరకు నష్టాలే నష్టాలు**
**బేర్ దెబ్బకు ఆర్థిక రంగం కుదేలు**



ముంబై, పలనాడు జ్యోతి : కొత్త ఆర్థిక సంవత్సరం తొలి రోజునే దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అమెరికా సుంకాల ఆందోళనలతో సెంటిమెంట్ దిబ్బతిన్నది. ఈ క్రమంలో పెద్ద ఎత్తున మార్కెట్లు పతనమవుతున్నాయి. ఈద్ సందర్భంగా సోమవారం మార్కెట్లు పని చేయని విషయం తెలిసిందే. మంగళవారం మార్కెట్లు నష్టాలతోనే మొదలయ్యాయి. ప్రారంభంలోనే సెన్సెక్స్ 639.13 పాయింట్లు తగ్గి.. 76,775.79 పాయింట్ల వద్ద ట్రేడయింది. నిఫ్టీ సైతం 180.25 పాయింట్లు తగ్గి 23,339.10 పాయింట్లకు చేరింది. ఇక షేర్ మార్కెట్ ట్రేడింగ్ ముగిసే నాటికి నేడు సెన్సెక్స్ 1,307.26 పాయింట్లు నష్టపోయి 76,107.66 వద్ద ముగిసింది. దీంతో నేడు ఒక్క రోజే రూ.13 లక్షల సంపద ఆవిరైపోయింది. ఇక నిఫ్టీ 339.50 పాయింట్లు తగ్గి 23,179.85 పాయింట్ల ముగిసింది

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతికార టారిఫ్‌లపై బుధవారం తుది నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో మార్కెట్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

అదే సమయంలో ఇన్ఫోసిస్, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మారుతీ సుజుకీ షేర్ల అమ్మకాలతో మార్కెట్‌పై మరింత ఒత్తిడి పెరిగింది. ఇక చమురు ధర పెరగడం కూడా ఓ కారణం. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.51 శాతం పెరిగి 74.74 డాలర్లకు చేరుకుంది. భారత్ చమురు దిగుమతులపై ఆధారపతుండడగా.. చమురు ధరల పెరుగుదల మార్కెట్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ప్రస్తుతం మార్కెట్‌లో బజాజ్ ఫైనాన్స్ సర్వీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, హిందాల్కో, హెచ్‌సీఎల్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్ కంపెనీ, శ్రీరామ్ ఫైనాన్స్, టీసీఎస్ నష్టాల్లో కొనసాగుతుండగా.. ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, సిప్లా, డాక్టర్ రెడ్డీస్, బజాజ్ ఆటో, ఓఎన్‌జీసీ, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లాభాల్లో కొనసాగాయి.

# నక్సలిజం అంతుచూస్తాం - 2026 నాటికి పూర్తిగా అంతం చేస్తాం : అమిత్ షా

**ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి**
**4,5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో అమిత్‌షా పర్యటన**
**ఉన్నతస్థాయి భేటీ నిర్వహించనున్న కేంద్ర హోం మంత్రి**
**అనంతరం 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో పర్యటన**

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోయిస్టులు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తుందన్నారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని..





ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు.

ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లనున్న అమిత్‌షా..

హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం.. 2015లో ఇవి 35ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో పర్యటించే అవకాశం ఉంది.

# వల్లభనేని వంశీ మరోసారి రిమాండ్

విజయవాడ :పలనాడు జ్యోతి: భూ కబ్జా కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఈ నెల 15 వరకు రిమాండ్‌ను విజయవాడ జిల్లా కోర్టు పొడిగించింది. పలు కేసుల్లో ఇప్పటికే ఆయన జైలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే భూ కబ్జా కేసులో వంశీ రిమాండ్ నేటితో ముగిసింది. దీంతో ఆయనను పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ మేరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలని కోర్టులో వంశీ తరపున పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణను కోర్టు ఎల్లుండికి వాయిదా వేసింది. గన్నవరం టీడీపీ



కార్యాలయంపై దాడి కేసులో వంశీ అనుచరుడు రంగాను సీఐడీ కస్టడీకి ఇస్తూ కోర్టు అనుమతించింది. ఈ మేరకు ఆయనను బుధవారం నుంచి పోలీసులు విచారించనున్నారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# లంక భూములు సాధనలో ప్రాణ త్యాగానికైనా సిద్ధం

## భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కేతా గోపాలన్



పలనాడుజ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: ఏప్రిల్ 1: దళిత పేదలకు లంక భూముల సాధనలో ప్రాణ త్యాగానికైనా సిద్ధం. పేదల అభివృద్ధికి ముందుకు వచ్చేది భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)యే అని ఆ పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. మంగళవారం పెనుగొండ తహసిల్దార్ ఆఫీస్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సిద్ధాంతం గోదావరి పరివాహక ప్రాంతంలోని పెరుగులంక భూములు పేదలకు సాధించి పెట్టేవరకు సిపిఎం ముందుంటుందని అన్నారు. దళిత పేదలకు లంక భూములు సాధనలో ప్రాణ త్యాగానికైనా సిద్ధమని సభలో చెప్పడంతో ప్రజలు హర్షాతిరేకం వ్యక్తం చేశారు. లంక భూములు అక్రమ త్రవ్వకాలు చేపట్టడానికి ఎదురుచూస్తున్న రాబందులకు అధికారులు అడ్డుకట్టు వేయాలని డిమాండ్ చేశారు. గత 40 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న దళిత పేదలకు సి పట్టా భూములు ఇచ్చిన తర్వాత ఇంతవరకు సెంటు భూమి కూడా పేదలకు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుమారు 80 ఎకరాలుగా ఉన్న పెరుగు లంక భూములను సిద్ధాంతం దళిత పేదలకు పంచాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తహసిల్దార్ బి అనిత కుమారి కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, కప్పల రత్నరాజు, నాగిశెట్టి గంగారావు, గుమ్మడి భాను, రాజు, చిక్కాల చిన్న, ముత్తబత్తుల ప్రసాదు, చింత శ్రీను (మేస్త్రి), కుసుమే వెంకటేశ్వరరావు, నక్క స్వామి, నేలపూడి నాగేశ్వరరావు, గడ్డం శ్రీనుబాబు, బత్తుల దుర్గాప్రసాద్, గడ్డం చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పంచారామ క్షేత్రంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



అమరావతి పల నాడు జ్యోతి అమరావతి పంచారామ క్షేత్రమైన శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి దేవస్థానం లో ఉపాలయమైన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం లో ఆలయ అర్చకులు స్వామివారికి అత్యంత వైభవంగా పంచామృత అభిషేకాలు జరిపిన అనంతరం విశేషాలంకరణ చేసి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు దేవస్థానం ఈవో సునీల్ కుమార్ వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసి ప్రసాదాలు పంచి పెట్టారు

# ఎమ్మెల్యే ఆదిమూలం చేతులు మీదుగా రూ.24 లక్షలు సీసీ రోడ్లు ప్రారంభం



బుచ్చినాయుడు పలనాడు జ్యోతి : బుచ్చి నాయుడు కండ్రిగ మండలంలో రూ.24 లక్షలతో నిర్మించిన 3 సీసీ రోడ్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులు మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం బుచ్చి నాయుడు కండ్రిగ మండలం కంపాలెంలో రూ.3 లక్షలు, బి. ఎన్ కండ్రిగ బీసీ కాలనీ లో రూ.11.00 లక్షలు, పద్మావతి పురంలో రూ.10 లక్షలు వెచ్చించి మూడు సీసీ రోడ్లు నిర్మించామన్నారు. వీటన్నింటినీ నేడు ప్రారంభోత్సవం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి తమ ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# సత్యసాయి మంచినీటి పథకం కార్మికులకు జీతాలు వెంటనే విడుదల చేయాలి. మేఘులాదేవి



కొయ్యలగూడెం/ పలనాడు జ్యోతి ప్రతినిధి : శ్రీ సత్య సాయి మంచినీటి పథక కార్మికులకు 7 నెలల నుండి జీతాలు రావడంలేదని జీతాలు ఇప్పించాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘాలదేవిని ఆమె నివాసం లొ శ్రీ సత్య సాయి మంచినీటి పథక కార్మికులు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆమెకు వినతి పత్రాన్ని అందజేశారు. వారి యొక్క సమస్యలు విన్న ఆమె వెంటనే సంబంధిత జిల్లా నీటిపారుదల శాఖ ఎస్. ఈ. తొ చరవాణి ద్వారా కార్మికుల సమస్యను తెలియజేసి, జీతాలు వెంటనే ఇవ్వాలని తెలిపారు. ఆమెతో ఆయన మాట్లాడుతూ గ్రాండ్ రాగానే జీతాలు ఇవ్వడం జరుగుతుందని, గత ఐదు సంవత్సరాల నుండి సత్యసాయి మంచినీటి పథక కార్మికులకు సరిగ్గా జీతాలు ఇవ్వలేకపోతున్నామని ఆయన తెలిపారు. మేఘల దేవి మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కు , పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజుకు తమ సమస్యను తెలియజేసి ,పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి నాగ వీరబాబు, ఎం రామకృష్ణ, ఎస్ రమేష్, శ్రీనివాస్, ఏ కృష్ణ పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ లో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



అమరావతి పల నాడు జ్యోతి అమరావతి మండలం ఉంగుటూరులో లబ్ధి దారులకు పెన్షన్ లను పంపిణీ చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రతి అర్హుడికి పెన్షన్ అందజేసి, వారి జీవనోత్సాహాన్ని మరింత పెంచడమే కూటమి ప్రభుత్వలక్ష్యమన్నఎమ్మెల్యే. లబ్ధిధారులందరూఆర్థికభద్రతతో,ఆరోగ్యంగాఉండాలని మేము కోరుకుంటున్నామని చెప్పినఎమ్మెల్యేలిపెన్షన్లపంపిణీద్వారా పేదరికాన్ని తగ్గించి, వృద్ధులు, వికలాంగులు,వితంతులు ,ఇతర అర్హుల జీవితాల్లో మార్పు తెచ్చేలా కృషి చేస్తామన్న ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్న మండల స్పెషల్ ఆఫీసర్ రాజగోపాల్ ఎంపీడీవో పార్వతి మండలపార్టీ అధ్యక్షులు మల్లాది విష్ణు మరియు స్థానిక నాయకులు.

# షేక్ వహాబ్ వారి గృహం నందు ఇఫ్తార్ విందు లో పాల్గొన్నవైఎస్ఆర్సిపి నాయకులు



కొయ్యలగూడెం/ పలనాడు జ్యోతి ప్రతినిధి : ఈ రోజు కొయ్యలగూడెం టౌన్ లో ముస్లిం మైనారిటీ సెల్ మండల మాజీ అధ్యకులు. షేక్ వహాబ్ ఆధ్వర్యంలో వారి గృహం వద్ద వైఎస్ఆర్సీపీ నాయకులు ఇఫ్తార్ ఇందును ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఆనంతరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి మన నాయకులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందరం కలసి మెలసి పార్టీ కోసం పని చేయాలని ముస్లింలకు రిజర్వేషన్లు పెంచిన ఘనత వైయస్ఆర్ దే అని మైనారిటీలు అంతా జగన్ వెంటే ఉన్నామని వహభ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ సీనియర్ నాయకుడు. కట్టా రాము.కొయ్యలగూడెం మండల ప్రచార కమిటి. అధ్యక్షులు.డి ఆర్.శ్రీనివాస్.దిప్పకాయలపాడు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు. బొనగిరి.ఆశీర్వాడం.మరొక వార్డు సభ్యులు. ఐనపర్తి బంగారయ్య. పాస్టర్ ఎలీషా. వైయస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు నిక్కరు నాగేశ్వరరావు. కట్టా ఉదయ్ కిరణ్ ఈశ్వర్ గౌడ్. సీనియర్ రాజకీయ నాయకులు వంకా నాగరాజు.విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ బ్యాంక్‌లు సర్‌చార్జ్ పేరిట చేసే దోపిడిని అరికట్టాలి

## దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి



కావలి పలనాడు జ్యోతి జాతీయ బ్యాంక్‌లు సర్‌చార్జ్ పేరిట చేసే దోపీడిని అరికట్టాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. ఆర్‌డిఓ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించి ఆర్‌డిఓ వంశీ కృష్ణకు వినతిపత్రం అందచేసారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి న్యాయం చేస్తానని తెలిపారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ ఇటీవల జాతీయ బ్యాంక్‌లు సర్‌చార్జ్‌ల పేరిట దళిత గిరిజన బడుగువర్గాలను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నాయని తలిపారు. ఒకప్పుడు జాతీయ బ్యాంక్‌లు పేదవారికి రుణాలు ఇచ్చి ఇందిరగాంధీ సాయంతో ఎంతో మంది బడుగు వర్గాలు అభివృద్ధికి చేయూతనిచ్చాయని తెలిపారు. అలాంటి బ్యాంక్‌లు ఇప్పుడు దోపిడీ కేంద్రాలుగా మారాయని తెలిపారు. మూడుసార్లు గాని ఏటిఎం ద్వారా డబ్బులు తీసుకొన్న తర్వాత ఆపైన అలాంటి లావాదేవీలకు 50రూపాయిలు కట్ చేస్తున్నారని తెలిపారు. సంవత్సరం నుండి ట్రాన్‌సెక్షన్ జరగడం లేదని సంవత్సరానికి వెయ్యి రూపాయిల లెక్కన కట్ చేస్తున్నారని తెలిపారు. ఉపాధి కూలీల డబ్బులు బ్యాంక్‌లో పడితే సగానికి సగం ఇస్తున్నారని తెలిపారు. అలాగే గ్యాస్ సబ్సిడీ డబ్బులు కూడా బ్యాంక్‌లు కట్ చేసుకుంటున్నాయని తెలిపారు. పేదవారు బతికే పరిస్థితి లేకుండా బ్యాంక్‌లు దోపిడీ చేస్తున్నాయని తెలిపారు. ఈసంవత్సరానికి 2024-25కు గాను 96వేల కోట్లు సర్‌చార్జ్‌ల పేరిట వసూలు చేసి పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలకు ఇస్తున్నారని తెలిపారు. వారు డబ్బులు ఎగొట్టి ఇతర దేశాలలో ఉంటున్నారనితెలిపారు. పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలు కింగ్ విషర్, వీడియోకాన్ లాంటి సంస్థలకు ఇచ్చి ఇంగ్లాడ్, ఫిన్‌లాండ్, థాయిలాండ్‌లో వారు అమ్మాయిలతో జల్సాలుగా తిరుగుతున్నారని తెలిపారు. కాకులను కొట్టి గద్దలకు వేస్తున్నారని తెలిపారు. ఒక పక్క ప్రైవేటు బ్యాంక్‌లు, తండల వ్యాపారస్తులు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. సర్‌చార్జ్‌లను రద్దు చేయాలని దోపిడీలను అరికట్టాలని కోరారు. జరుగుమల్లి విజయరత్నం,చౌటూరి లక్ష్మయ్య, నాగబోయిన భాస్కర్, ఎం లక్ష్మి నర్సు, జెడ్డా వాసు, ఆలూరి బ్రహ్మయ్య, ఇంకా అనేక మంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కలెక్టరు కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

## ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి దృష్టికి జిల్లా సమస్యలు తీసుకెళ్లి పరిష్కారం చేస్తాం సిపిఎం పార్టీ నాయకులు సీతారాం మాల్యాద్రి





అమలాపురం పలనాడు జ్యోతి ఏప్రియల్:పచ్చని కోనసీమలో తాగునీటి సమస్య దురదృష్టకరమని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మంతెన సీతారామ్, ఆంధ్ర మాల్యాద్రి లు అన్నారు. మంగళవారం డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సి.పి.ఎం పార్టీ డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాధితులతో కలసి ధర్నా చేపట్టారు.గత మార్చి 25 నుండి 28 వరకూ ప్రజా చైతన్య యాత్ర పేరుతో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు సైకిల్ యాత్ర నిర్వహించారని తెలిపారు.ఈ సందర్భంగా అమలాపురం పట్టణం, అమలాపురం రూరల్ మండలం, ఉప్పలగుప్తం, అల్లవరం, ముమ్మిడివరం మండలాల్లో ఈ ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారని వారు తెలిపారు. ఈ సైకిల్ యాత్రలో జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, ఈ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమస్యలు వివరించి పరిష్కారం దిశగా కృషి చేస్తామని వారు తెలిపారు.జిల్లాలో భూస్వాములు ఆక్రమణలో ఉన్న లక్షలాది కొబ్బరి చెట్లు పేదలకు పంచాలని పేదలందరికీ ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని జగనన్న కాలనీలు లే-అవుట్లు మెరక చేయాలని,టిడ్కో ఇళ్ళు రుణాలు బలవంతపు వసూళ్ళు ఆపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసారు.వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పనులు 200 రోజులు చెప్పాలనీ రూ.600/- వేతనం ఇవ్వాలని మత్స్యకార గ్రామాల సమస్యలు పరిష్కరించాలి, బోడసకుర్రు, పల్లిపాలెంలో రిటైనింగ్ వాల్ నిర్మించాలని అర్హులైన వారికి మత్స్యకార భరోసా చెల్లించాలని దళిత గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని స్మశాన వాటికలకి రాష్ట్ర ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి ఇవ్వాలని గ్రామాలకు ఆనుకుని ఉన్న మద్యం షాపులు, బెల్ట్ షాపులు తొలగించాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి రూ.50,000/- ఎకరాకు రుణం ఇవ్వాలి రైతులకు సాగు నీరు శివారు ప్రాంతాలకు కూడా అందించాలని ఒ.ఎన్.జి.సి మరియు ఆయిల్ కంపెనీల కాలుష్యాన్ని అరికట్టాలని సి.యస్.ఆర్. నిధుల ద్వారా గ్రామాల అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ అక్రమ ఆక్వా చెరువులను అరికట్టాలని ఆక్వా కాలుష్యాన్ని నియంత్రించాలని కామనగరువులో ప్రభుత్వం మెడికల్ కాలేజీని ప్రభుత్వ ఆధీనంలో నడపాలని అక్కడ ఇల్లు కోల్పోతున్న పేదలకు 50లక్షల నష్టపరహారం ఇవ్వాలని వారికి ప్రతి కుటుంబానికి ఇల్లు ఇళ్లస్థలం నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లాలో రైల్వే లైన్ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని కొటిపల్లి - ముక్తేశ్వరం రేవు పై వంతెన నిర్మాణం చేపట్టాలని అమలాపురం పట్టణం ట్రాఫిక్ ను నియంత్రించాలని అదనంగా ఎర్రవంతెన, ఈదరపల్లి ,నల్ల వంతెనల వద్ద బ్రిడ్జిల నిర్మాణం చేయాలని డిమాండ్ చేసారు. కోనసీమలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలు చేపట్టాలని ఆయిల్ రిఫైనరీ కంపెనీలను ఏర్పాటు చేయాలని తదితర ప్రధానమైన సమస్యలు పరిష్కారం ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి దుర్గాప్రసాద్ ఎన్ బలరాం కె కృష్ణవేణి జిల్లా నాయకులు పితల రామచంద్రరావు శ్రీరామ్మూర్తి భాస్కరరావు పి శివ బీర వెంట్రావు మరియు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మండపేట పట్టణంలో హొటల్స్ తనిఖీ చేసిన సానిటరీ ఇన్స్పెక్టర్

మండపేట ఏప్రిల్ 1 పలనాడు జ్యోతి ప్రతినిధి. మండపేట పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు,ప్లాస్టిక్ బ్యాగులు, నిషేధించి యున్నారు. ఈరోజు పట్టణంలో హొటల్స్ లో సానిటరీ ఇన్స్పెక్టర్ సత్తిరాజు తనిఖీలు నిర్వహించారు, తనిఖీ లో భాగంగా చాందిని హొటల్ కి ఇన్స్పెక్టర్ వెళ్లేసరికి పర్యావరణానికి హాని లేకుండా పార్సిల్స్ మరియు ప్లేట్లలో అరటి ఆకుల వినియోగానికి సంతోషించి చాందిని హొటల్ వారు నిర్వహించి పద్ధతి ప్రతి ఒక్కరూ పాటించాలని పర్యావరణ కాపాడాలని సూచి, శుభ్రత మారుపేరుగా నిలవాలని చాందిని హొటల్ వారిని అభినందించి అలాగే మిగిలిన వ్యాపారస్తుల అంద రూ ఇదే పద్ధతి అవలంబించాలని కోరి యున్నారు




# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

కపిలేశ్వరపురం :పలనాడు జ్యోతి: గత నెల17న ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. కపిలేశ్వర పురం మండలంలోని అంగర, కపిలేశ్వ రపురం, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాల్లో 8 ప్రభుత్వ పాఠశాలల కు చెందిన 375 మంది విద్యార్థులు, 3 ప్రైవేట్ పాఠశాల చెందిన 95 మంది మొత్తం 470 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా ఒక్కరు మినహా మిగిలిన విద్యార్థులంతా



పరీక్షలకు హాజరైనట్లు ఎంఈఓ కె తాతారావు తెలిపారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# 3 తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు మూల్యాంకనం



అమలాపురం పలనాడు జ్యోతి ఏప్రిల్ 1: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈనెల 3 నుండి 9 తేదీ వరకు ఎస్ ఎస్ సి – 20 25 పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,సూర్య నగర్ అమలాపురం నందు నిర్వ హించబడునని జిల్లా విద్యా శాఖ అధికారి షేక్ సలీం భాష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మూల్యాంకనం నిమిత్తం వివిధ పాఠశాలల నుంచి చీఫ్ ఎగ్జామినర్స్, అసిస్టెంట్ ఎగ్జామినర్స్, ప్రత్యేక సహాయకులుగా నియమింపబడిన ఉపా ధ్యాయులను సంబంధిత ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు వారిని పాఠశాల విధులనుండి రిలీవ్ చేసి ఈనెల 2 వ తేదీ ఉదయం 9.00 గంటల నుండి 12.00 గంటల్లోపు స్పాట్ వాల్యు యేషన్ క్యాంపు నందు క్యాంపు అధికారికి రిపోర్ట్ చేసేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని డీ ఈ ఓ ఆదేశించారు .ఎవరై నా ప్రధానోపాధ్యాయు లు గాని మండల విద్యా విద్యాశాఖ అధికారులు గానీ స్పాట్ వ్యాల్యూషన్ డ్యూటీ పడ్డ ఉపాధ్యా యులను రిలీవ్ చేయక పోయినా లేదా రిలీవ్ కాబడిన ఉపాధ్యాయు లు స్పాట్ వాల్యుయేషన్ క్యాంపు నందు సరైన సమయానికి రిపోర్ట్ చేయకపోయిన పక్షంలో వారిపైన చట్టం 25 సీసీఏ నిబంధనల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసు కొనబడునని ఆయన స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యేను సత్కరించిన బుడగ జంగాల నాయకులు



కావలి పలనాడు జ్యోతి : బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేరస్తామని ప్రకటన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని కావలి బేడ బుడగ బుజంగాల నాయకుడు శివలింగం ఏడుకొండలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ని బుడగ జంగాల నాయకులు కలిసి శాలువాతో సత్కరించారు. బుడగ జంగాలకు అండగా నిలుస్తున్నందుకు కూటమి ప్రభుత్వాన్ని వారు అభినందించారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# వింజమూరు లోని డయాలసిస్ సెంటర్ ను పరిశీలించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

## వైద్య అధికారులకు దిశా నిర్దేశం, అవసరమైన సదుపాయాలను గుర్తించి నివేదిక అందించాలని ఆదేశం..!



కావలి పలనాడు జ్యోతి వింజమూరు లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ ను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మంగళవారం పరిశీలించారు. ఈనెల 4 గానీ ఐదో తేదీ గాని డయాలసిస్ సెంటర్ ను ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. దానికి సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. నూతనంగా జనరేటర్ ను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిడిఓ డాక్టర్ కార్తీక్ తో మాట్లాడుతూ మంత్రి వస్తున్న సందర్భంగా ఏర్పాట్లను చక్కగా చేయాలన్నారు. కొరతగా ఉన్న డాక్టర్లు సిబ్బందిని నియమించుకునేందుకు నివేదిక తయారు చేయాలన్నారు. అదేవిధంగా అవసరమైన సదుపాయాలను కూడా మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని తెలియజేశారు. జిల్లా ఆరోగ్య శాఖ అధికారి తో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ ఎలాంటి లోటు పాట్లు లేకుండా ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్థానిక నాయకులు సిబ్బంది తదితరులు ఉన్నారు

# గూడు చెదిరి నీడ కరువై రోడ్డున పడ్డ కుటుంబాలు



మచిలీపట్నం అర్బన్ :పలనాడు జ్యోతి: మురుగు కాలువ గట్టున నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేద చేతి వృత్తి కుటుంబాలు నేడు రోడ్డున పడే దుస్థితి నెలకొంది. మచిలీపట్నం కాలేఖాన్ పేట మురుగు కాల్వ పక్కన ఉన్న ఇల్లు తొలగించడానికి మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మంగళవారం పూనుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గృహ యజమానులు ఏళ్ల తరబడి తాతలు తండ్రుల నాటి నుంచి ఇక్కడే ఇల్లు కట్టుకునీ నివసిస్తున్నామని ఆక్రమణల పేరుతో తొలగించడం అన్యాయమని ప్రభుత్వ చర్యలను ప్రతిఘటించారు. కోర్టు స్టే ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఆక్రమణ తొలగించాల్సిందేనని ప్రభుత్వ అధికారులు ఇళ్ల కూల్చివేతలకు సన్నద్ధమయ్యారు కాలువ గట్టు వెంబడి 10 కుటుంబాలు నివసిస్తుండగా వారిలో ఓ మూడు కుటుంబాలు కోర్టుకెళ్లి యధాస్తత స్థితిని కొనసాగించాల్సిందిగా స్టే తెచ్చుకున్నాయి. ఆ ఉత్తర్వులను పరిగణన లోకి తీసుకొని ప్రభుత్వ యంత్రాంగం పోలీస్ సిబ్బంది భద్రతతో తొలగింపు కార్యక్రమాలు చేపట్టడంతో అక్కడ పెద్ద ఎత్తున ప్రజలు ఆందోళనకు సిద్ధమయ్యారు. ఇల్లు కూల్చేక్రమంలో టిడ్కో ఇల్లు ఇప్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. ఆర్థిక బలం అంగ బలం లేని కుటుంబాలు 24 గంట గంటల్లోగా మీసామాన్లు తీసుకుని ఖాళీ చేయకపోతే ఇల్లు కూల్చి వేస్తామని మున్సిపల్ అధికారులు ఆర్డర్లు జారీ చేస్తే రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర దగ్గరకి వెళ్లి మా ఇల్లు వేరేచోట కట్టుకోవడానికి ఉపయోగపడే విధంగా పై కప్పు దర్వాజాలు ఇటుకలు జాగ్రత్తగా తీసుకుంటామని జెసిబిలతో కూల్చోద్దని మొరపెట్టుకుంటే మంత్రి దయతలచి వారం రోజులు గడువు ఇచ్చారని నిరుపేదలు దీనంగా చెబుతున్నారు. ఈలోగా ఎక్కడో ఓ చోట ఇల్లు అద్దెకు తీసుకుని సామాను దాంట్లో పడేసుకుని మరోచోట కట్టుకోవడానికి ఉపయోగపడే విధంగా ఒక్కో ఇటుక నిదానంగా ఓడ కొట్టుకుంటున్నామని దాలిపర్తి శ్రీనివాసరావు మాణిక్యం దంపతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమ ఇద్దరి ఇద్దరి కొడుకులతో మొత్తం కుటుంబ సభ్యులంతా తలదాచుకున్న గూడు నేడు కళ్ళ ముందు మా చేతులతోనే కూల్చుకోవాల్సిన దుస్థితి రావడం చాలా బాధగా ఉందన్నారు వీళ్లంతా రోజువారి బార్బర్ షాపుల్లో పనిచేస్తూ రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు. జగనన్న కాలనీలలో స్థలం వచ్చినా ఇల్లు కట్టుకోవడానికి దారీ డొంకా లేక వానొస్తే చెరువుల మాదిరి మునిగిపోయి దుర్భర పరిస్థితుల్లో చిన్న పిల్లలతో సహా కట్టుబట్టలతో రోడ్డున పడ్డామన్నారు. పి ఫోర్ విధానం పేదల ఆర్థిక భద్రత పెద్దపెద్ద మాటలు చెప్పే ప్రభుత్వాలు ఉన్న నీడను ఉన్నపణంగా కూల్చేసేంత కఠిన ప్రభుత్వాలు ఆ పథకాల్లో భాగంగా తమకు నీడ కల్పించినాక ఈ ఇల్లు కూల్చుకోవచ్చు కదా అని ప్రశ్నిస్తున్నారు. ఈ మాత్రం ఇల్లు కట్టుకోవడానికి కూలీలకు గాని సామాగ్రి కి గాని లక్షల్లో ఖర్చు పెట్టామని లబోదిబోమంటున్నారు. చోడవరపు శివ బాలసుబ్రమణ్యం వీరభవాన్ని దంపతులు తమ ఏడేళ్ల బాబు ఐదేళ్ల పాపకు చెట్టు కింద ఆశ్రయం ఇచ్చి ఇల్లు కూల్చిన సామాగ్రిని వేరే చోటకు తరలించుకుంటూ తమ బాధలు పగవాడికి కూడా రావద్దని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం వీరికి పునరావసం కల్పించిన తర్వాత ఆక్రమణల పేరుతో ఇళ్లను తొలగిస్తే బాగుండేదని స్థానికుల నుంచి విజ్ఞాపనలు వెల్లువెత్తున్నాయి.

# ఎట్టకేలకు ప్రధాన ఆర్ అండ్ బి రోడ్లకు మహార్దశ



ఆలమూరు :పలనాడు జ్యోతి: మండలంలోని నర్సిపూడి నుండి సంధిపూడి వరకు గల ఆర్ అండ్ బి రోడ్డుకు, జొన్నాడ నుండి మండపేట ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డుకు మహర్దశ పట్టనుంది. ఈ మేరకు అధ్వానంగా ఉన్న ఈ రెండు రోడ్లను పునః నిర్మించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రభుత్వానికి నివేదించడంతో 7.75 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. దీంతో కడియం–వెదురుమూడి రోడ్డులో గల 10 వ నెంబరు కిలోమీటరు రాయి(నర్సిపూడి) నుంచి 23.880 కిలోమీటరు రాయి(సంధిపూడి) వరకూ అంటే 13.88 కిలోమీటర్ల మేర రెండు పొరలతో బిటి రోడ్డు రూ. 5 కోట్ల తోనూ, జొన్నాడ సెంటర్ నుండి మండపేట వరకు 13.72 కిలోమీటర్ల మేర ఇప్పటికే మరమ్మత్తులు పూర్తి చేసినందున సింగిల్ పొర బీటీ రోడ్డు నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఆర్ అండ్ బి డిఈ సూర్యనారాయణ, ఏఈ వెంకటరమణ తెలిపారు. అయితే మండలంలోని చింతలూరు జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు తో విచ్చేసి త్వరలోనే ఈ రెండు రోడ్ల నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసి పనులు మొదలు పెడతారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్థానిక విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయా రోడ్లను పరిశీలించారు. ఈ రెండు రోడ్లు నిర్మాణం జరిగితే మండల పరిధి గ్రామస్తులతో పాటు ఇతర జిల్లాల ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని వారు వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా అవసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వైట్ల శేషబాబు, సలాది నాగేశ్వరరావు, సూరపురెడ్డి సత్య, నీటి సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, గంగరాజు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఒకే రోజున 90 శాతం పూర్తి: ఎంపీడీవో అల్లా బకాష్

చిప్పగిరి :పలనాడు జ్యోతి: మండలంలోని 16 గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ఒకే రోజున 90 శాతం పూర్తయిందని ఎంపీడీవో అల్లా బకాష్ తెలిపారు. మంగళవారం మండల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వర్లు బాగా పనిచేసినందున ఒకే రోజున పింఛన్ల పంపిణీ కార్యక్రమంను 90 శాతం పూర్తి చేశామన్నారు. అందుబాటులో లేని వారు మాత్రమే మిగిలి ఉన్నారని, వారికి కూడా రెండవ తేదీన అందజేస్తామన్నారు. ప్రభుత్వం త్వరలో అర్హత ఉన్న పింఛనుదారుల నుంచి దరఖాస్తులు తీసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది అన్నారు. ప్రభుత్వం ఎప్పుడు ఆదేశాలు ఇచ్చిన పూర్తి సమాచారమును పత్రికాముఖంగా తెలియజేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్య ఏర్పడకుండా ఎప్పటికప్పుడు మా పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షిస్తున్నారన్నారు. పరిపాలన అధికారి శ్రీనివాసులు, ఈవో పి ఆర్ డి బాలన్న, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# అక్కిదాసు కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా రత్న అవార్డు ప్రధాన..



పలనాడు జ్యోతి – పొన్నూరు : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి చెందిన మాల మహానాడు నాయకుడు అక్కిదాస్ జోసెఫ్ కు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా ప్రకాశం జిల్లా తూర్పునాయుడుపాలెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవారత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ అక్కి దాసు జోసెఫ్ పొన్నూరు పట్టణంలో అనేక దళిత ఉద్యమాలు చేయటంతో పాటు అప్పటి పొన్నూరు డిపో తరలింపుకు వ్యతిరేకంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ నుండి డిపో వరకు మోకాళ్లపై నడిచి డిపో నిలుపుదల చేసిన ఘనత అక్కి దాసు జోసెఫ్ దని కొనియాడారు. దళిత నాయకులతో సత్సంబంధాలు కలిగి ఎక్కడ దళిత బహుజనులకు అన్యాయం జరిగిన ఉద్యమాలలో పాల్గొనేందుకు ముందు ఉండి దళిత ,అంబేద్కర్ యువకులను తన వెంట తీసుకువెళ్లి ఆందోళన చేపట్టి కార్యదీక్షను సాధించే వ్యక్తి అక్కిదాసు జోసఫ్ అని కొనియాడారు. దళిత బహుజన ఉద్యమాలు మరింత ఉత్సాహంతో పనిచేస్తూ యువకులను ముందుండి నడిపించేందుకు మరింత ఉత్సాహంతో మున్ముందు పనిచేయాలనీ వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవారత్న అవార్డు పొందిన అకిదాసు జోసఫ్ ను సభలో ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా పొన్నూరు పట్టణంలో ప్రముఖ దళిత బహుజన రాజకీయ నాయకులు అక్కిదాస్ జోసఫ్ కు అభినందనలు తెలిపారు.

# చోరీ కేసును చేదించిన అమరావతి పోలీసులు



అమరావతి పలనాడు జ్యోతి గౌరవనీయులైన పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సి ఆర్ నో.50/25 యుఎస్ 303 ఏ బి ఎన్ ఎస్ దొంగతనం కేసులో గల ముద్దాయిని ఈరోజు అనగా 01.04.2025న ఉదయం 10 గంటల సమయంలో అమరావతి బస్టాండ్ మీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న గార్లపాటి నాగేంద్ర కుమార్ అనే వ్యక్తిని పై కేసులో ముద్దాయిగా నిర్ధారించుకొని అరెస్ట్ చేయడం జరిగింది.ఈ కేసుకు సంబంధించిన వివరాలు క్రింది విధంగా ఉన్నాయి 13.03 2025న లింగాపురం గ్రామంలో మధ్యాహ్నం 1:00 సమయంలో గుర్తు తెలియని వ్యక్తి షేక్ మీరాబీ అనే వారి ఇంట్లోకి తలుపులు తీసుకుని వెళ్లి బీరువా తెరిచి బీరువాలోని బంగారు గాజులు, ఉంగరము, చంపచోరాలు వంటి బంగారు నగలు దాదాపు 55 గ్రాములు మరియు 40 వేల నగదు దొంగలించుకొని తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ కేసుకు సంబంధించి అదే గ్రామానికి చెందిన నాగేంద్ర కుమార్ అనే వ్యక్తిని అనుమానితుడిగా భావించి ఆదేశాల మేరకు ప్రత్యేక టీములతో గాలించి ఈరోజు అనగా 01.04.2025 న అమరావతి బస్టాండ్ సమీపంలో అరెస్టు చేసి అతని దగ్గర ఉన్న 55 గ్రాముల బంగారం రికవరీ చేయడం జరిగిందీ మరియు 40 వేల నగదు అతని సొంత ఖర్చుల నిమిత్తం ఖర్చు చేయడం జరిగింది అని చెప్పండి జరిగింది. అతనిని అరెస్ట్ చేసి రిమాండ్కి పంపడం జరిగింది అని అమరావతి సిఐ తెలపడం జరిగింది

# పేదల జీవితాలలో వెలుగులు నింపటమే లక్ష్యం

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు








పలనాడు జ్యోతి, బాపట్ల జిల్లా బ్యూరో ఇన్ ఛార్జ్, ఏప్రిల్ 1 పేదల జీవితాలలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం, చినగంజాం మండలం కొత్త గొల్లపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన పేదల సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మరియు సెర్ప్ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించే వివిధ పథకాల ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారుల యొక్క జీవన స్థితి గతుల పై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్థోపెడికల్ వికలాంగత్వం గల కోణంకి గ్రామం కు చెందిన తాళ్లూరి జకరయ్య మరియు నాగులపాలెం, ఉప్పుటూరు గ్రామం, పర్చూరు మండలం కు చెందిన మోహన్ రావు లకు చిలకలూరిపేటకు చెందిన అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ అందజేసిన స్కూటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేశారు. ఒక్కొక్క స్కూటీకి ఒక లక్ష యాభై వేలు రూపాయలు చొప్పున మొత్తం 3 లక్షలు ఖర్చయిందని తెలిపారు. లబ్ధిదారుల స్థితిగతుల గురించి అయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, , బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సెలగల రాజేష్ బాబు, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లాలో రోడ్డు ప్రమాదం.. తెనాలి వాసులు నలుగురు మృతి





తెనాలి( పలనాడు జ్యోతి) ఏప్రియల్ 1 కృష్ణాజిల్లా అవనిగడ్డ మండలం పులిగడ్డ జాతీయ రహదారి 216 పై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో తెనాలికి చెందిన నలుగురు దుర్మరణం చెందారు. ఈ ఘటన లో మృతి చెందినవారు గిడుగు రవీంద్రబాబు 55, అరుణ 50, సాత్విక 5, 21 రోజులు శిశువు ఉన్నారు. గిడుగు సందీప్, పల్లవి చికిత్స పొందుతున్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందటంతో తెనాలిలో విషాద సాయిలు అలముకున్నాయి. తెనాలికి చెందిన రవీంద్ర మనవడు 21 రోజుల పసికందు నామకరణం నిమిత్తం మోపిదేవి వెళుతుండగా కారు ప్రమాదం జరిగింది. మంగళవారం వీరి భౌతిక కాయలను స్వస్థలం తెనాలి చెంచుపేటలో ఉంచారు. మృత దేహాలను చూసి స్థానికులు కన్నీటి పర్యంత మయ్యారు.

ఎడిటర్ : రామిసెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
బుధవారం.02.04.2025

# శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం : బిజెపి శ్రేణులు

శేరిలింగంపల్లి ఏప్రిల్ 01 పల్నాడు జ్యోతి శేర్లింగంపల్లి గచ్చిబౌలి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించేందుకు పాటుపడుతున్న విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేతను అడ్డుకోవడం,యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వ్యతిరేకించడం కోసం బయలుదేరిన భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు, బీజేవైయం నాయకులు,ప్రజా ప్రతినిధులకు సంఘీభావం తెలిపేందుకు ప్రయత్నించిన రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని ప్రభుత్వం గోపనపల్లిలో వారి నివాసాల్లో ప్రభుత్వం హౌస్ అరెస్టు దురదృష్టకరమైన చర్య. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన 400 ఎకరాల భూముల అమ్మకం ప్రయత్నాలను అడ్డుకున్న విద్యార్థులను ఉగాది పండగ రోజున అక్రమంగా నిర్బంధించడం కాంగ్రెస్ అరాచక పాలనకు అద్దం పడుతున్నది. ప్రజాస్వామిక విలువలకు తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజస్వరూపం బట్టబయలైంది. అరెస్టు చేసిన యూనివర్సిటీ విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన రాజకీయం చేస్తున్నది.వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలి.గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగి ఒక కాంక్రీట్ జంగిల్‌గా మారింది.భారత దేశంలోని ఏ నగరంలో కూడా అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి.పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరియు దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే.ఈ 400 ఎకరాలను అమ్మే ముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావం పైన అధ్యయనం చేయాలని అడుగుతున్నారు.2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది తెలిపారు.కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగిల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది.ఈ భూములపై మొన్నీమధ్యే 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ



భూములను అమ్మి రూ. 30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుంది తెలిపారు.రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండా పైన ఉన్నాడు. ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు.ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు. 45000 ఎకరాలు ప్రభుత్వానికి అందుబాటులో వచ్చే ఈ తరుణంలో 400 ఎకరాలపైన ఎందుకు ఇంత దారుణంగా దాష్టీకంగా వ్యవహరిస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.అడ్డమొచ్చిన విద్యార్థులను, ఆడబిడ్డలను లాగి పడేసి దుస్తులను చించి మరీ దుశ్శాసనుడి మాదిరి వ్యవహరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెగబడుతున్నది.ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన మీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాల్సిన అవసరం లేదా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూముల పైన చేస్తున్న రాజకీయం వలన ఇబ్బందులు పడుతున్న పిల్లలు ,పర్యావరణం, వన్యప్రాణుల రోదనలు మీకు వినిపించడం లేదా. విద్యార్థులకు మా పార్టీ తరఫున భరోసా ఇచ్చాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బుచ్చిరెడ్డి, వరప్రసాద్, మారం వెంకట్, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ , సీనియర్ నాయకులు సురేష్ మల్లేష్, మహేష్, అభిషేక్, సాయి మురళి, స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తెనాలిలో ఒంగోలు జాతి ఎడ్ల బండ లాగుడు పోటీలు.



తెనాలి( పలనాడు జ్యోతి) ఏప్రిల్ 1, కృష్ణా గుంటూరు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆహ్వానం స్వీకరించి తెనాలి మార్కెట్ యార్డ్ లోజరుగుతున్న ఒంగోలు జాతిఎడ్ల బండలాగుడు,అందాలపోటీలకు అతిథిగా విచ్చేసిన జులా కంటి బ్రహ్మానందరెడ్డి, వంగా సాంబి రెడ్డి, తదితరులు వచ్చి ఉన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం : జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ఏప్రిల్ 01పల్నాడు జ్యోతి దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంగళవారం నల్లగండ్ల లోని రేషన్ దుకాణంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ పేదలకు పంపిణీ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసే పథకాన్ని సీఎం .రేవంత్ రెడ్డి మంత్రులు ఉగాది సందర్భంగా హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని అన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని.రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజాప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందించబోతోందని అన్నారు.నేడు ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని. ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న దొడ్డుబియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయడం కోసం రూ.2,800 కోట్ల కేటాయించిందని తెలిపారు.రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల





బియ్యం అవసరం, ఏడాదిలో రెండు సీజన్లలో సేకరించే సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కిరణ్,కుమార్,ముకుంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

అరకులోయ: పలనాడు జ్యోతి: పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి సంఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ అరకులోయ కేంద్రంలో సోమవారం యునైటెడ్ ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక పెట్రోల్ బంక్ నుంచి శాంతి ర్యాలీ నిర్వహించి ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు మాట్లాడుతూ, పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి చెంది ఐదు రోజులైనా ఇప్పటికీ దోషులు ఎవరో గుర్తించకపోవడం విచారకరమన్నారు. ప్రవీణ్ పగడాలహత్యకు గురయినట్లు భావిస్తున్నట్లు వారు అన్నారు. పథకం ప్రకారం క్రైస్తవులపై దాడులు చేసే వారిపై కఠినంగా శిక్షించి రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ శాంతి ర్యాలీలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ పాల్గొని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిబిఎం ఫీల్డ్ డైరెక్టర్ బిస్సప్ వేయిన్ జోసెఫ్, యునైటెడ్ ఫాస్ట్ ఫెలోషిప్ ప్రతినిధులు, సంజీవ్ కుమార్, పట్టాసి షద్రక్, బిషప్ డాక్టర్ విజరు డానియల్ మోడీ, ప్రసాద్ పాల్, జాన్ ప్రకాష్, కొర శెట్టి బాబురావు, సమూయేలు, బురిడీ ఆనంద్ రావు, ఒలేసి బాబురావు, మదన్, రాజేష్, రవి పాల్గొన్నారు.

పాడేరు టౌన్: పాస్టర్ ప్రవీణ్ పగడాల కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని, మతిపై అనుమానాలను నివత్తి చేసి క్రైస్తవులకు న్యాయం చేయాలని క్రైస్తవ నాయకులు ఆర్.జాన్, ఎం.బాబూరావు డిమాండ్ చేశారు. హైదరాబాదుకు చెందిన పాస్టర్ ప్రవీణ్ ఆత్మకు శాంతి కలగాలని పాడేరు పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, యునైటెడ్ క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ (యుసివైఎ) సంయుక్త ఆధ్వర్యంలో క్రైస్తవులు అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఆదివారం సంతాప శాంతి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సష్టించిన పాస్టర్ అనుమానాస్పద మతి ఘటనపై నెలకొన్న పలు అనుమానాలపై ప్రభుత్వం



స్పష్టత ఇచ్చి క్రైస్తవుల్లో మనోధైర్యాన్ని నెలకొల్పాలని కోరారు. పట్టణంలోని పిఎంఆర్‌సి కూడలి నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలి మీదుగా సుంద్రుపుట్టు జంక్షన్‌కు చేరుకుని, అక్కడ నుంచి తిరిగి పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ సాగింది. పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.సాల్మన్ రాజు, ఎం.డానియల్, బిషప్ దైవకప చిక్కాల, పాస్టర్స్ పి.ఫ్రెడ్రిక్, వైవై రత్నం, జి.తిమోతి, వి.మత్స్య రాజు, ఎస్.అబ్రహాం, పి.కృపావరం, జి.రామారావు, పి.డేవిడ్, యుసివైఎ ప్రతినిధులు బి.ఎలీషా, కె.భాస్కరరావు, కె.సత్యారావు, కె.సుజిత్, సైమన్, ఎం.స్టీవెన్ శ్రీనివాస్, డి.రవికుమార్, సంజీవ్, గ్లోరియస్, రాకేష్ పాల్గొన్నారు.

చింతపల్లి : పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని షారోమ్ టీమ్ మత బోధకుడు డేవిడ్ రాజు డిమాండ్ చేశారు. సోమవారం షారోమ్ టీమ్ ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ కూడలి నుండి సంత బయలు వీధి వరకు భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డేవిడ్ రాజు మాట్లాడుతూ,ఆయన మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, షారోమ్ టీమ్ సభ్యులు ఎస్.వనరాజు, ఆర్.సత్యనారాయణ (అర్జున్) తదితరులు పాల్గొన్నారు.

చింతూరు. : పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యపై పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించాలని క్రైస్తవులపై దాడులను నిలవరించాలని పలువురు పాస్టర్లు డిమాండ్ చేశారు. రత్నాపురం నుంచి చింతూరు వరకు ర్యాలీ చేపట్టి చింతూరులో మానవహారం నిర్వహించారు. . ఈ సందర్భంగా డివిజన్‌లోని పలువులు పాస్టర్లు మాట్లాడుతూ ప్రవీణ్‌ది హత్యా? లేకుంటే ప్రమాదమా నిర్ధారించాలని డిమాండ్ చేశారు. క్రైస్తవులపై దాడులను నిలువరింప చేయాలని కోరారు.కార్యక్రమంలో చింతూరు, వర రామచంద్రపురం, కూనవరం, ఎటపాక మండలాల పాస్టర్ల సంఘాలు పాల్గొన్నాయి

మారేడుమిల్లి : పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా మారేడుమిల్లి మండల పాస్టర్స్ ఫెలోషిఫ్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, కూడలిలో మానవహారంగా ఏర్పడి నివాళలర్పించారు. పాస్టర్ కుటుంబానికి ఓదార్పు కలగజేయాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్స్ ఫెలోషిఫ్ అధ్యక్షుడు సి.శామ్యూల్ మాట్లాడుతూ ప్రవీణ్ అకాల మరణం క్రైస్తవ లోకాన్ని కలిసి వేసిందని, ఆయన సేవలు ఎనలేనివని కొనియాడారు.ఒక మంచి క్రైస్తవ బోధకుడిని కోల్పోయామని విచారం వ్యక్తంచేశారు. ప్రవీణ్ మృతితో హైదరాబాద్ ఎందరో అనాథ పిల్లలు దిక్కులేని వారిగా మారారన్నారు. కార్యక్రమంలో మారేడుమిల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవాధ్యక్షుడు బి ప్రభాకరరావు, బిషప్ గొర్లె శ్రీకాంత్, కె.జాకోబ్, జాన్‌రత్న ప్రకాష్‌రెడ్డి, ఎల్.రవికుమార్, సిఎస్ఐ పాస్టర్స్ చైర్మన్ చిన్నం సుభాకర్, పలువురు పాస్టర్లు, క్రైస్తవ పెద్దలు క్రైస్తవులు పాల్గొన్నారు.

# మా గిరి గ్రామాలకు కరెంటు ఇవ్వండయ్యా..!

దేవరపల్లి (అనకాపల్లి) :పలనాడు జ్యోతి: దేవరపల్లి మండలంలోని చింతలపూడి పంచాయతీ శివారు గ్రామాలైన కొక్కులబంద, జారురాయి కొత్త వలస పివిటిజి ఆదివాసీ గిరిజన గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం అదే గ్రామంలో గిరిజనులు అడ్డకాలు టోపీలు పెట్టుకొని మోకాళ్ళపై కూర్చోని చేతులు జోడించి నిరసన తెలిపారు. వీరికి మద్దతుగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.టి. దొర నిరసనలో పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ గిరిజన గ్రామాలకు కరెంటు లేక పోవడం చాలా దుర్మార్గమైన పరిస్థితి అని అన్నారు. సుమారు రెండు గ్రామాలు కలిపి ఏడు కుటుంబాలుగా నివసిస్తున్నారని తెలిపారు. జనాభా ప్రాతిపదికన 20 కుటుంబాలవారు నివసిస్తున్నారని అన్నారు. చదువుకునే పిల్లలు ఏడుగురు పిల్లలు ఉన్నారని తెలిపారు. ఈ గ్రామాలకు కరెంటు సౌకర్యం కల్పించాలని అనేకసార్లు ఫిర్యాదు చేసారని, విద్యుత్ సౌకర్యం లేకపోవడం వలన పాములు అడవి జంతువుల భయంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తమ గ్రామాలకు తాతలు మారినా ముత్తాతలు మారినా గిరిజన గ్రామ ప్రజల బతుకులు మారటం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ గిరి శిఖర గ్రామాలకు కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమస్య పరిష్కారం చేయకపోతే జిల్లా కలెక్టర్ దగ్గరికి వెళ్లి తమ గిరిజన



గ్రామాలకు సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బోయిన రామన్న, పాలక అన్నయ్య, పాతబోయిన బుచ్చన్న, పాలి పెదగంగులు, పాలు సన్యాసిరావు, కొర్ర డోంబు, కిలో శివరాజ్ అదికసంఖ్యలో గిరిజనులు మహిళలు పాల్గొన్నారు.

# శారదా పీఠం ఆక్రమణల తొలగింపులో ఉదాసీనత


విశాఖ కలెక్టరేట్: శారదాపీఠం ఆక్రమణ తొలగింపులో అధికారుల ఉదాశీన వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్ ఆరోపించారు. సోమవారం టిడిపి కార్యాలయంలో రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, జనసేనకార్యాలయంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌లను విడివిడిగా కలుసుకొని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బివి.రామ్ మాట్లాడుతూ, నేటికీ చాలామంది ప్రభుత్వ అధికారులు వైఎస్ జగన్ భజన చేస్తున్నారని, అందుకు నిదర్శనమే శారదాపీఠం ఆక్రమణల తొలగింపుల్లో నిర్లక్ష్యమని మంత్రులకు వివరించారు. అధికారుల వైఖరి కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేవిగా ఉన్నాయన్నారు.శారదా పీఠం భూఆక్రమణ వాస్తవమని గుర్తించి, నోటీసిచ్చిన అధికారులు, సమాధానం ఇచ్చేందుకు మూడు వారాల గడువు కావాలని శారదాపీఠం కోరిన వెంటనే పెందుర్తి తహసీల్దార్ అంగీకరించడం సబబు



కాదన్నారు. తక్షణం ఈ వ్యవహారంపై మంత్రులు జోక్యం చేసుకొని, శారదా పీఠం ఆక్రమణలు తొలగించాలని కోరారు. అధికారులు ఇప్పటికైనా వైసిపికి ఎందుకు కొమ్ముకాస్తున్నారో అర్థం కావడం లేదన్నారు

# గొంతెండిపోతోంది.. పట్టించుకోరా?

దేవరాపల్లి:పలనాడు జ్యోతి: మండలంలోని వాలాబు గిరిజన పంచాయతీ శివారు కొత్తూరు, కెటిపాలెం గ్రామాల్లో నెల రోజులుగా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సోమావరం స్థానిక గిరిజన మహిళలు కుళాయిల వద్ద ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, రెండు గ్రామాల్లో సుమారు 20 కుటుంబాల గిరిజనులు జీవనం సాగిస్తున్నారని, అయితే, రెండు గ్రామాల కుళాయిలకు తాగునీటిని సరఫరా చేసే పైపులైను నుంచి నీరు రాక పోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో వేరొకరి పామాయిల్ తోటలో బోరు నీరు వదిలనప్పుడు అక్కడ నుంచి తెచ్చుకుంటున్నామని వాపోతున్నారు.పామాయిల్ తోట రైతు నీరు వదలకపోతే, ఆరోజుకు ఇబ్బందులు పడక తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు. వేసవి కావడంతో నీటి అవసరాలు పెరిగాయని, అయితే నెలరోజులుగా నీరు మాత్రం అందక నానా అవస్థలు పడుతూ, సంబంధిత అధికారులకు, సిబ్బంది మొరపెట్టుకున్నా



పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నారు.

# పి-4 వల్ల పేదలకు ఒరిగేదేమీ లేదు : అంబటి

గుంటూరు :పలనాడు జ్యోతి: సిఎం చంద్రబాబు ప్రచార ఆర్భాటమే గాని ప్రజలకు ఒరగబెట్టేదేమీ లేదని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. గుంటూరులోని తన కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారంలోకి వస్తే సంపద సృష్టించి పేదలకు పంచుతానని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు కొత్తగా పి-4 అంటూ మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో 1.40 కోట్ల కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నాయని, ఇందుకు బియ్యం కార్డులే సాక్ష్యమని, వీరందరినీ ఆదుకోవడానికి ఆదాయపన్ను కడుతున్న 8.65 లక్షలమంది సహకరించాలని చంద్రబాబు కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు. 2014-19 మధ్య కాలంలో కూడా ఉన్నతాధికారులు, ధనికులను గ్రామాలను దత్తత తీసుకుంటున్నారని పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటం చేసినా ఆచరణలో ఎక్కడా ఎవ్వరూ దత్తత తీసుకుని అభివృద్ధి చేయలేదని చెప్పారు. ఇప్పుడు పేదలను ఆదుకునే పేరుతో పి-4 అంటూ పారిశ్రామిక వేత్తలను, కాంట్రాక్టర్లను పిలిపించి హడావుడి చేయడం తప్ప ప్రజలకు జరిగేదేమీ ఉండదన్నారు. ఎన్నికల మేనిఫెస్టో, సూపర్-6 పథకాలను ఎగ్గొట్టేందుకు ఈ హడావుడి చేస్తున్నారని ఎద్దేవ చేశారు.

పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
RNI. No. APTEL/2023/86199
బుధవారం.02.04.2025

# తూర్పుగోదావరి పోలీస్ క్రికెట్ మహోత్సవం ఫైనల్ మ్యాచ్...ఎయిర్పోర్ట్ వారియర్స్ విజయం!






రాజమహేంద్రవరం జిల్లా: పలనాడు జ్యోతి: రాజమండ్రి రూరల్ లో హుక్కుంపేట డి మార్ట్ ప్రక్క గల గ్రౌండ్ లో గత రెండు నెలలుగా ఉత్కంఠభరితంగా సాగిన తూర్పుగోదావరి పోలీస్ క్రికెట్ మహోత్సవం ముగిసింది. కె.శ్రీనివాస్ ఆర్గనైజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్లో 11 పోలీస్ జట్లు పాల్గొన్నాయి. పోలీస్ ప్రీమియర్ లీగ్ మూడులో భాగంగా స్పార్టెన్స్, ఎయిర్పోర్ట్ వారియర్స్ జట్లు ఫైనల్ మ్యాచ్లో తలపడ్డాయి. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్లో ఎయిర్పోర్ట్ వారియర్స్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్లో సిఐలు, ఎస్సైలు, ఇతర పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడాస్ఫూర్తిని చాటుతూ ఆటను ఆస్వాదించారు. ఈ టోర్నమెంట్కు పి. దుర్గాప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ట్రోఫీలను విజేత జట్టుకు మరియు ఆటగాళ్ళకు బహుమతులు అందజేశారు. ఎయిర్పోర్ట్ వారియర్స్ జట్టు విజేతగా నిలిచింది. పోలీస్ సిబ్బంది క్రీడా నైపుణ్యాన్ని ఈ మ్యాచ్ ద్వారా ప్రదర్శించారు. టోర్నమెంట్ పోలీస్ సిబ్బందికి ఒక మంచి వినోదంగా మరియు క్రీడా ఉత్సవంగా నిలిచింది.

# నెహ్రూ నగర్ ఈద్గా మైదానం ప్రార్థనలలో మాజీ ఎంపీ భరత్



రాజమహేంద్రవరం జిల్లా: పలనాడు జ్యోతి:. అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని రాజమండ్రి మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఆకాక్షించారు. రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక నెహ్రూ నగర్లోని ఈద్గా మైదానంలో సోమవారం ఉదయం ముస్లిం సోదరులు అత్యంత భక్త శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. రాయల్ మాస్క్ ఇమాం అబ్దుల్ హాఫీజ్ ఖాన్ ప్రార్థనలు నిర్వహించారు. మాజీ ఎంపీ భరత్ రామ్ ఈ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని 'ఈద్ ముబారక్' తెలిపారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు నెలరోజులపాటు కఠిన ఉపవాసాలు చేసి అల్లా ఆశీస్సులు పొందారని ఆయన అన్నారు. జగన్ బాయ్ ఎప్పుడూ ముస్లింల పక్షాన ఉంటారని భరత్ అన్నారు. డా వైఎస్ రాజశేఖర రెడ్డి వారసునిగా ముస్లింల సంక్షేమం గురించి ఆలోచన చేస్తారని అన్నారు. మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఎల్లవేళలా జగన్మోహన్ రెడ్డికి, వైస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉండాలని భరత్ కోరారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లు తేవడం గురించి ముస్లిం సోదరులు ఆందోళన వ్యక్తంచేస్తున్న నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి ముస్లింల పక్షాన నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని మాజీ ఎంపీ భరత్ అన్నారు. అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# ముస్లిం సోదరులసంక్షేమానికి కట్టుబడి ఉన్నప్రభుత్వం

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి





ఏలూరు జిల్లా పలనాడు జ్యోతి: పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా సోమవారం నూజివీడు ఈద్గా పవిత్ర ప్రాంగణానికి వెళ్లి జిల్లా మరియు నూజివీడు ముస్లింలకు మంత్రి పార్థసారథి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.సుమారు 5వేల మంది ముస్లీమ్ సోదరులను ఈద్గా నందు కలిసి పేరు పేరునా పలకరించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ముస్లీం సోదరులందరూ కలిసి ఎంతో పవిత్రతో, భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకుంటున్న పండుగ రంజాన్ అన్నారు, నూజివీడు ఈద్గా అభివృద్ధి కి త్వరలో ప్రహరీ గోడ నిర్మస్తున్నట్లు, మరియు మేరకు పూడిక చేస్తున్నట్లు మంత్రి తెలిపారు, నూజివీడు పట్టణంలో గల మసీదు అభివృద్ధి కి 3 పేసు విద్యుత్ వెంటనే మంజూరు చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు, మసీదు మత గురువుకు నెలసరి జీతం ప్రభుత్వం తరపున వచ్చే ప్రయత్నం చేస్తానని మంత్రి అన్నారు, ముస్లీమ్ సోదరుల అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు, ముస్లీమ్ సోదరులు త్యాగానికి సహాయానికి, మంచి చేయడానికి ముందు వరుసలో ఉంటారని మంత్రి అన్నారు, ముస్లీమ్ సోదరుల వాక్ బోర్డు అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, ముస్లీమ్ సోదరుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశ పెట్టిందని ముస్లీం సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని చూసించిన మంత్రి,ముస్లీమ్ సోదరులకు ప్రత్యేక రిజర్వేషన్ కేటాయించి చట్టసభల్లో కి పంపి వారి అభివృద్దకి ఎంతో కృషి చేసిన పార్టీ తెలుగుదేశం,మత కలహాలు రూపు మాపి అన్ని మతాల వారు సోదర భావంతో స్వేచ్ఛా వాతావరణంలో జీవించేలా చేసిన పార్టీ తెలుగుదేశం అన్నారు,అల్లాహ్ దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు, అల్లాహ్ దయ రాష్ట్ర ప్రజలందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలనీ మంత్రి ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ముస్లీమ్ సోదరులు,మత పెద్దలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీ నర్సాపురం లో రంజాన్ వేడుకలు



ఏలూరు జిల్లా పలనాడు జ్యోతి: టీ నర్సాపురం మండల కేంద్రంలో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పెద్ద ఎత్తున స్థానిక ముస్లింలు స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ముప్పయి రోజుల కఠోర రోజా ఉపవాస దీక్షల అనంతరం షవ్వాల్ నెల ప్రారంభం తొలి రోజున ఆదివారం రాత్రి ఆకాశంలో నెలవంక దర్శనంతో సోమవారం రోజున ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. మండుటలను సైతం లెక్కచేయక సహరి- ఇఫ్తార్ లతో నెల రోజులపాటు దీక్షలు కొనసాగించిన ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ ఆధ్యాత్మిక ఉత్సవంలో చిన్న పెద్ద తేడా లేకుండా కుటుంబ సభ్యులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో టీ నర్సాపురం మసీదు ఇస్లాం మత ప్రబోధకులు ముంతాజ్ అన్సారీ, హాఫీజ్ నదీమ్ రంజాన్ పండుగ ప్రత్యేకతను ముస్లింలకు వివరించారు పేదవాడి ఆకలిని గుర్తించి ఫిత్రా, జకాత్ లతో పేదలకు దానధర్మాలు చేయాల్సిన బాధ్యతను మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలను ముస్లింల బాధ్యతలను ప్రత్యేకించి పరమత సహనాన్ని ఈ సందర్భంగా తమ సందేశంలో వారు ముస్లింలకు గుర్తు చేశారు. పరస్పరం ముస్లిం సోదరులు అలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్థానిక ఖబరస్తాన్ చేరుకుని అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. రంజాన్ సందర్భంగా నూతన వస్త్రాలతో అత్తరు-సెంటు సువాసనలతో ముస్తాబైన ముస్లిం సోదరులు రంజాన్ స్పెషల్ ప్రత్యేక వంటకం సేమియా (ఖీర్ ఖుర్మా) బంధువులతో హిందూ మరియు క్రైస్తవ మిత్రులతో కలిసి విందు ఆరగించారు. ఆదివారం ఉగాది సోమవారం రంజాన్ సందర్భంగా టి నరసాపురం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మత పెద్దలు షేక్ అబ్బాస్, షేక్ షరీఫ్, సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా, మస్తాన్,షేక్ అబూబకర్, షేక్ లాలు,సయ్యద్ మీర్ సాహెబ్ (గులాబీ), ఖాదర్, సయీద్,షేక్ కరీముల్లా, ఉస్మాన్ సాహెబ్, నవాబ్, షమ్మీకపూర్,షేక్ వజీర్,షేక్ యాసిన్, సయ్యద్ అమానుల్లా, అబ్దుల్లా, ఇషా వలి, షేక్ రహీం, ఉమర్,హేర్షద్ బాబు, హుమాయున్, అమీర్ జానీ, బాబి, మౌలానా, బహదూర్, బ్యాటరీ షరీఫ్,మీరావలి,నిజాం ,మొహమ్మద్ అలీ, రషీద్,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మడికి అంతరాష్ట్ర కూరగాయల మార్కెట్ సమయాలు మార్పు

## ఉదయం 5 గంటలకు, మధ్యాహ్నం ఒంటి గంటకు ఏప్రిల్ 1 నుంచి అమలు



అంబేద్కర్ కోనసీమ జిల్లా :పలనాడు జ్యోతి:, ఆలమూరు మండలం మడికి నాలుగు లైన్ల జాతీయ రహదారి చెంతనున్న అంతర్రాష్ట్ర కూరగాయల మార్కెట్ వేళలను మార్పు చేసినట్లు ఆ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పాలూరి సత్తిబాబు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి ఈ మార్కెట్లో కొనుగోలు అమ్మకాలు జరుగుతాయి. అలాగే మధ్యాహ్నం ఒంటిగంట నుంచి తిరిగి మార్కెట్ ప్రారంభం అవుతుంది. రోజుకు రెండు సార్లు ఈ మార్కెట్ నిర్వహించబడుతుంది. ఈ మారిన వేళలు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని సత్తిబాబు తెలిపారు. ఈ వేళలు పాటించకుండా రైతులు లేదా వ్యాపారాలు మార్కెట్లో అమ్మకాలు,కొనుగోలు చేస్తే రూ. 2 వేలు జరిమానా విధిస్తున్నట్లు వారు హెచ్చరించారు. ఇప్పటివరకు ఈ మార్కెట్లో వేలాపాల లేకపోవడం వల్ల అటు రైతులకు ఇటు కొనుగోలుదారులకు సమన్వయం కుదరక ఇరువురికి నష్టం వాటిల్లుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన మార్కెట్ కమిటీ వారు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ మార్కెట్ కు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కూరగాయలను రైతులు తీసుకొస్తారు. అలాగే వీటికి కొనే వ్యాపారస్తులు కూడా వివిధ జిల్లాలు, దూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తుంటారు. ఖచ్చితమైన సమయాలు ఇప్పటివరకు పాటించకపోవడం వల్ల రైతుల ఎప్పుడు కూరగాయలు తేవాలో కొనుగోలుదారులు ఎప్పుడు రావాలో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. అందుకనే ఈ సమయాలను నిర్ణయించామని ఆ సమయాల్లోనే అమ్మకాలు కొనుగోలు జరుగుతాయని మార్కెట్ కమిటీ అధ్యక్షులు సత్తిబాబు వివరించారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే రైతులు,వ్యాపారస్తులు ఈ మారిన వేళలను గుర్తించాలని ఆయన సూచించారు.

# ఏపీలో లంచం తీసుకుంటూ పట్టుబడిన బీఐఎస్ జాయింట్ డైరెక్టర్




పలనాడు జ్యోతి: ఏపీలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) జాయింట్ డైరెక్టర్ రమాకాంత్ సాగర్ రూ.70వేలు లంచం తీసుకుంటూ సీబీఐకి చిక్కారు. సిలిండర్ల బీఐఎస్ మార్క్ కోసం ఓతయారీ కంపెనీ దరఖాస్తు చేసుకోగా.. రమాకాంత్ లంచం డిమాండ్ చేశారు. దీంతో కంపెనీ ప్రతినిధులు అతడిపై సీబీఐ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈకేసుతో సంబంధం ఉన్న లక్ష్మీనారాయణ రెడ్డి అనే మరోవ్యక్తిని కూడా అరెస్టు చేశారు.

# చెన్నూరు గ్రామ సమస్యలపై మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు




కావలి పలనాడు జ్యోతి: దగదర్తి మండలం, చెన్నూరు గ్రామ సమస్యలపై మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు అక్కడి వారితో సమావేశమయ్యారు. చెన్నూరు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వీరితోపాటు నీటి సంఘం అధ్యక్షులు మాలేపాటి సుధాకర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నేతలు పందల రమణమ్మ, నిజాం అంకబాబు, సిహెచ్ సీనయ్య, మర్లపాటి కృష్ణయ్య, అద్దంకి రమణయ్య, గుంటూరు రమేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, చెన్నూరు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు.

# కోదండరాముని విగ్రహా ప్రతిష్ట



పలనాడు జ్యోతి: :కొత్తపేట మండలం ఏనుగుమహల్ లో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ కోదండరాముని విగ్రహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది

# చిన్నపాలెం ఈద్గాలో రంజాన్ వేడుకలు

పరవాడ (అనకాపల్లి జిల్లా) : పలనాడు జ్యోతి: పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గొల్లగుంట,చిన్నపాలెం, ఇస్లాంపేట, పెదపాలెం, దేవాడ, వాడచీపురుపల్లి, ఎన్టీపీసీ తదితర ప్రాంతాల్లో సోమవారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రావాడ పంచాయతీ పరిధిలో గొల్లగుంట గ్రామ ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ చేయుటకు చిన్నపాలెం ఈద్గాలో పాల్గొన్నారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినమన్నారు.

# నర్సిపూడి - సంధిపూడి ఆర్ అండ్ బి రోడ్డుకు మహర్దశ

## రెండు పొరల రోడ్డు నిర్మాణానికి రూ.5 కోట్లు

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



అంబేద్కర్ కోనసీమ జిల్లా: పలనాడు జ్యోతి: కొత్తపేట నియోజవర్గం ఆలమూరు మండలం నర్సిపూడి నుండి సంధిపూడి వరకు గల ఆర్ అండ్ బి రోడ్ కు మహర్దశ రానుంది. అద్వానంగా ఉన్న ఈ రోడ్డు ను పునః నిర్మించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రభుత్వానికి నివేదించడంతో ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేశారు. కడియం-వెదురుమూడి రోడ్డులో గల 10 వ నెంబరు కిలోమీటరు రాయి(నర్సిపూడి) నుంచి 23.880 కిలోమీటరు రాయి(సంధిపూడి) వరకూ అంటే 13.88 కిలోమీటర్ల దూరంలో రెండు పొరలతో బిటి రోడ్డు నిర్మాణం చేపడతారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే నర్సిపూడి గ్రామస్తులతో పాటు నవాబుపేట, పెనికేరు, కలవచర్ల,కొత్తూరు సెంటర్, చింతలూరు, పెద్దపళ్ల,పినపళ్ళ,సంధిపూడి గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. అంతేగాక కొత్తపేట, మండపేట, రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గాల ప్రయాణికులకు కూడా ఎంతో అనువుగా మారనుంది.త్వరలోనే ఈ రోడ్డు నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసి పనులు మొదలు పెడతారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్థానిక విలేకరులకు తెలిపారు.

# మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన గంగా రావు



పలనాడు జ్యోతి న్యూస్ బెల్లంకొండ చంద్రాజుపాలెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు జయరామిరెడ్డి ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల బీసీల అధ్యక్షుడు గుంజా గంగారావు పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువ ఉండటం చేత పిల్లలకు మజ్జిగ పంపిణీ చేయటం చాలా ఆనందంగా ఉందని ఇటువంటి కార్యక్రమం చేస్తున్న ప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమానికి తన వంతు సహాయం చేస్తాను అని ఆయన అన్నారు జయరామిరెడ్డి మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా ఈ రోజు నుండి పిల్లలకు వేసవి సెలవులు ఐపోయే వరకు మజ్జిగ పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నాను అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ నరసింహారావు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్సు రాంబాబు తమ్మిశెట్టి వెంకటగిరి జనసేన వైస్ ప్రెసిడెంట్ ఏసు పాదం తదితరులు పాల్గొన్నారు

# జనసేన పార్టీలో భారీ చేరికలు



పలనాడు జ్యోతి ఏప్రియల్ 1:అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం రాప పంచాయతీ కె తాడి పుట్టు గ్రామంలో జనసేన పార్టీ మండల సంయుక్త కార్యదర్శి జన్ని లింగన్న ఆధ్వర్యంలో ఈరోజు జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం గ్రామంలోని సుమారు ముప్పై మందికి పైగా అరకు నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చెట్టి చిరంజీవి,మండల అధ్యక్షులు కోటేశ్వరరావు పడాల్ జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కార్యక్రంలో ముఖ్య అతిథిగా అరకు నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చెట్టి చిరంజీవి, హుకుంపేట మండల అధ్యక్షులు బలిజ కోటేశ్వరరావు పడాల్ పాల్గొన్నారు. చిరంజీవి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క జనసైనికుడు కృషి చేయాలని కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియపరచాలని,అతి త్వరలో మేనిపెస్టో లోని ఇచ్చిన హామీలు అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలు గమనించాలని కోరారు. కోటేశ్వరరావు పడాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులు, రాష్ట్ర ఖజానా లూటీ తప్ప అభివృద్ధి అనేదే లేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు తీర్చడమే కాకుండ అభివృద్ధి, సంక్షేమం రెండు సమన్వయంతో బాధ్యతగా ముందుకు నడుపుతుందని అన్నారు.అలాగే వేసవిలో పశువులకు తాగునీటి కుండీలు నిర్మాణం, పి 4 వంటి అంశాలపై ఏకాతాటికి తీసుకొచ్చేల ప్రణాళిక చేయడం,ఉప ముఖ్యమంత్రి చొరవతో నేడు పల్లె పండగ వాతావరణంలో అభివృద్ధి జరగడం,గిరిజన పల్లెలకు స్వాతంత్ర్య యోధుడు అల్లూరి సీతారామరాజు ట్రస్ట్ ద్వారా సొంత నిధులతో అనేక కార్యక్రమాలతో అభివృద్ధి చేయడం గిరిజన ప్రజలు గమనించాలని కోరారు కార్యక్రమంలో మండల నాయకులు జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శోభ రాంబాబు దొర, బూడిద నాగరాజు, కార్యదర్శులు శరభ ప్రసాద్, డుంబేరి చిరంజీవి, జన్ని సతీష్,పాంగి నరసింగరావు, మజ్జి రామకృష్ణ, బాకూరు కామేశ్వరరాజు, జనసైనికులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ లో పాల్గొన్న టిడిపి చేబ్రోలు మండల అధ్యక్షుడు మైలా వెంకట రామా రాజు



పలనాడు జ్యోతి – చేబ్రోలు: గుంటూరు జిల్లా చేబ్రోలు మండల పరిధిలోని శలపాడు గ్రామంలో లబ్ధి దారులకు పెన్షన్ లను పంపిణీ చేశారు. ఈ కార్యకరమంలో టిడిపి చేబ్రోలు మండల అధ్యక్షుడు మైలా వెంకట రామా రాజు పాల్గొని ప్రతి అర్హుడికి పెన్షన్ అందజేసి, వారి జీవనోత్సాహాన్ని మరింత పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మైలా వెంకటరామారాజు అన్నారు. పెన్షన్లపంపిణీ ద్వారాపేదరికాన్ని తగ్గించి,వృద్ధులు,వికలాంగులు,వితంతులు ,ఇతర అర్హుల జీవితాల్లో మార్పు తెచ్చేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో అధికారులు, స్థానికనాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు విన్నవించినా పట్టించుకోవడం లేదు

పల్నాడు జిల్లా :పలనాడు జ్యోతి: నెల మొత్తం పని చేసినా 10 నుండి 15 రోజులకు మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నారని, తాము ఆప్కాస్‌లో ఉన్నప్పటికీ సమాన పనికి సమాన వేతనం ఎందుకివ్వరని అధికారులను, ప్రజా ప్రతినిధులను మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ప్రశ్నిస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం రూ.21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన నిరసన సోమవారం 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పరిసరాల శుభ్రతకు పాటు పడుతున్న తమ పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి అవలంభించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమదోపిడికి గురవుతున్నామని, కనీస వేతనాలు అడిగితే అధికారులే అనుచితంగా మాట్లాడుతున్నారని వాపోయారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తమ పోరాటాలకు మద్దతు తెలిపిన ప్రస్తుత ఎమ్మెల్యే ఇప్పుడు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. 35 మంది కార్మికులకు ఆప్కాస్‌లో ఆరేళ్లుగా పేర్లు నమోదైనా బదిలీ కార్మికులంటూ వేతనాలు సరిగా ఇవ్వడం లేదని తెలిపారు.




# అమ్మలను కనని అమ్మ



తల్లులకే పట్టని బంగారు తల్లులకు ఆమె అమ్మయింది. కడుపున పుట్టకపోయినా... ఇప్పుడామెకు పన్నెండు మంది ఆడపిల్లలు. వారిని పెంచి... చదివించి... ప్రయోజకులను చేసిన కేరళ సిస్టర్ అమ్మిని ఊమెన్ కథ ఇది...

“సరిగ్గా ఇరవై మూడేళ్ల కిందటి మాట... ప్రాణాంతక వ్యాధి ఒకటి సోకింది. ఇక బతకనని వైద్యులు చెప్పారు. నా జీవితం ఇక ముగిసిందనుకున్నా. కానీ తీర్చుకోవాల్సిన రుణం ఏదో మిగిలి ఉందనుకుంటా... ఆ భగవంతుడు నాకు పునర్జన్మనిచ్చాడు. ఆలోచిస్తే అంతరార్థం బోధపడింది... ఈ జీవితం నా కోసం కాదని... అభాగ్యుల కోసం జీవించాలని! కేరళలోని పత్తనంతిట్ట నా స్వస్థలం. అక్కడి చర్చికి అనుబంధంగా పనిచేస్తున్నాను.

సేవ కోసం వెళితే... వ్యాధి నుంచి కోలుకున్నాక ఓ మిషనరీ తరఫున సేవా కార్యక్రమాల కోసం తమిళనాడులోని ఉసిలంపట్టి గ్రామానికి వెళ్లాను. అక్క విశ్రాంతి తీసుకొంటుండగా... కొంతమంది సామాజిక కార్యకర్తలు నా దగ్గరకు వచ్చారు. అక్కడ ఆడపిల్లల్ని పురిట్లోనే చంపేస్తున్నారని నాకు చెప్పారు. ‘మీరే ఏదైనా చేయాల’న్నారు. అది విని షాకయ్యాను. నా కళ్లు చమర్చాయి. ‘మీరేం దిగులు పడొద్దు. అలాంటి పిల్లల బాధ్యత నేను తీసుకొంటాన’ని చెప్పి మా ఊరికి వచ్చేశాను. ఆ ఫోన్ కాల్‌తో... అక్కడి సామాజిక కార్యకర్తలకు ఏ ధైర్యంతో భరోసా ఇచ్చానో తెలియదు. వాస్తవంగా ఆ పిల్లల్ని ఎలా పెంచాలి! అంత డబ్బు ఎక్కడి నుంచి తేవాలి! నా పరిస్థితి అంతంతమాత్రమే. ఆర్థికంగానే కాదు... ఆరోగ్యపరంగానూ నా ఇబ్బందులు నాకున్నాయి. ఇవన్నీ ఆలోచిస్తూ కూర్చొంటే... అవతల ఆ ఆడబిడ్డలను రక్షించేది ఎవరు! ఏదైతే అదైంది... నేను వారికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అనుకున్నాను. తిరిగి వచ్చాక ఒక రోజు ఉసిలంపట్టు నుంచి ఫోన్ వచ్చింది... ‘అప్పుడే పుట్టిన ఆడపిల్ల ప్రాణం ప్రమాదంలో ఉంది. మీరే కాపాడాలి’ అని! వెంటనే ఆ గ్రామానికి బయలుదేరి వెళ్లాను.

‘ఏంజిల్’ వచ్చిన వేళ... ఊళ్లో దిగి... నాకు ఫోన్ చేసినవారిని కలిశాను. వాళ్లు పాపను నా చేతుల్లో పెట్టారు. ఆ బిడ్డ పద్దెనిమిది గంటల పసిగుడ్డు. తన ముఖం దేవతలా వెలిగిపోతోంది. ఒళ్లో పడుకోబెట్టుకుని... అలా చూస్తూ ఉండిపోయాను. తనకు ‘ఏంజిల్’ అని నామకరణం చేసి, ఇంటికి తెచ్చుకున్నాను. కొద్ది రోజుల్లోనే ఒకరి తరువాత ఒకరు... మరో పదకొండు మంది ఆడపిల్లలు వచ్చి ఏంజిల్‌తో చేరారు. అంతమంది చిన్నారులను చూసుకోవడమంటే సాధారణ విషయం కాదని తెలుసు. కానీ తప్పదు. వారికి నేను కాకపోతే దిక్కెవరు! కడుపున పుడితేనే పిల్లలా! కన్న బిడ్డల కంటే ఎక్కువగా వాళ్లందరినీ పెంచి పెద్ద చేశాను. వాళ్ల కోసమే ప్రభుత్వ సహకారంతో ‘కార్మెల్ నర్సింగ్ హోమ్’ పేరుతో ఒక చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించాను.

తలుచుకొంటే... ఏంజిల్, ఫెయిత్, ఫెబా, షెబా, రుత్, షరోన్, సారా, ఎస్తర్, కృపా, లిదియా, షలోమి, హన్నా... ఇవి మా పిల్లల పేర్లు. అంతా పెద్దవారయ్యారు. చదువుకున్నారు. కొందరు ఉద్యోగస్తులయ్యారు. ముగ్గురు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. మిగిలినవారు పైచదువులు చదువుతున్నారు. వెనక్కి తిరిగి ఆలోచిస్తే ఇప్పటికీ మనసంతా ఆందోళన కలుగుతు ఒంటుంది... ఒకవేళ నా దృష్టికి రాకపోతే నాడు ఈ పిల్లలు ఏమైపోయేవారని! ‘కన్న తల్లులకు అక్కర్లేని పిల్లలను తెచ్చి ఇంత మంచి జీవితం ఇచ్చారు. మరికొంత మంది అనాథ పిల్లల బాధ్యత కూడా తీసుకోవచ్చు కదా’ అని చాలామంది అడుగుతుంటారు. నాకూ మరింత మందిని అక్కున చేర్చుకోవాలనే ఉంటుంది. కానీ నా ఆర్థిక పరిస్థితి అందుకు సహకరించదు. కొందరు దాతల సహకారంతో ఇక్కడి వరకు లాక్కొచ్చాను. ఏదైనా పెళ్లిళ్లు, ఉద్యోగాలు, చదువులని నా పిల్లలందరూ రెక్కలు వచ్చిన పక్షుల్లా... ఇల్లు వదిలి ఎవరి జీవితాలు వారు జీవిస్తున్నారు. ఇప్పుడు నేను ఒంటరినయ్యాను. కానీ వాళ్లంతా వచ్చినప్పుడు మాత్రం ఇల్లంతా సందడిగా మారిపోతుంది. ఒక తల్లికి ఇంతకు మించిన సంతోషం ఏముంటుంది!




# ఫైబ్రాయిడ్స్‌కు సర్జరీ ఒక్కటే పరిష్కారమా



నాకు నలభై ఏళ్లు. చిన్న చిన్న ఫైబ్రాయిడ్స్ ఉన్నాయని పరీక్షల్లో తేలింది. వీటిని సర్జరీతో తొలగించుకోక తప్పదా? వీటికి ప్రత్యామ్నాయ చికిత్సలు లేవా?

– ఓ సోదరి, హైదరాబాద్

నలభై ఏళ్ల వయసులో, చిన్న చిన్న ఫైబ్రాయిడ్స్ ఏర్పడినప్పటికీ, ఎలాంటి రక్తస్రావం, నొప్పి, అసౌకర్యం లేకపోతే సర్జరీ చేయించుకోవలసిన అవసరం ఉండదు. ఫైబ్రాయిడ్ సైజు, వాటితో తలెత్తే సమస్యలను బట్టి సర్జరీ అవసరమా, లేదా అనేది వైద్యులు నిర్ణయిస్తారు. అయితే ఫైబ్రాయిడ్స్ ఉన్నంత మాత్రాన సర్జరీ చేయించుకోవలసిన అవసరం లేదు. బదులుగా ఇతరత్రా చికిత్సలు కూడా తీసుకోవచ్చు. చిన్న చిన్న ఫైబ్రాయిడ్లను కలిగి ఉండీ, గర్భాశయం చిన్నదిగా ఉండీ, అధిక రక్తస్రావం అవుతూ ఉంటే మెడికల్ ట్రీట్మెంట్ ప్రయత్నించవచ్చు. ఈ చికిత్సలో భాగంగా ‘యూలిప్రిస్టాల్’ అనే మాత్రలను మూడు నెలల పాటు వాడుకోవచ్చు. ఈ మాత్రలతో కాలేయం మీద ప్రభావం పడే అవకాశం ఉంటుంది కాబట్టి, ప్రతి నెలా కాలేయ పరీక్షలు చేయించుకుంటూ, ఫలితాన్ని బట్టి మాత్రల వాడకాన్ని కొనసాగించవలసి ఉంటుంది. ఈ మాత్రలతో కొందరికి ఉపశమనం దొరుకుతుంది. కొందరికి ఈ మాత్రలు పని చేయకపోవచ్చు.

సర్జరీలు ఈ సందర్భంలో: నొప్పితో పాటు, రక్తస్రావం అవుతూ ఉంటే, ఫైబ్రాయిడ్ స్థానాన్ని, పరిమాణాన్నీ పరీక్షించవలసి ఉంటుంది. ఒకవేళ ఫైబ్రాయిడ్ గర్భాశయ క్యావిటీలో ఏర్పడితే, సర్జరీ తప్పనిసరి అవుతుంది. సబ్‌మ్యూకస్ ఫైబ్రాయిడ్‌లను హిస్ట్రోస్కోపీ, సబ్‌మ్యూకస్ ఇంట్రామ్యూరల్ అయితే ల్యాప్రోస్కోపీ, ఓపెన్ సర్జరీలను వైద్యులు ఎంచుకుంటారు. కేవలం ఫైబ్రాయిడ్‌నే తీయించుకోవాలనుకుంటే, అలాంటి సర్జరీని ఎంచుకోవచ్చు. పిల్లలు కలిగి ఉన్న వాళ్లు వద్దు అనుకుంటే గర్భాశయాన్ని కూడా తొలగించుకోవచ్చు. కానీ నలభై ఏళ్ల వయసులో గర్భాశయంతో పాటు ఓవరీలను తీయించుకోకూడదు.

మెరీనా పరికరం: ‘మెరీనా’ అనే ఇంట్రాయుటెరైన్ డివైసతో కూడా ఈ సమస్యకు అడ్డుకట్ట వేయవచ్చు. ఈ పరికరం ద్వారా విడుదలయ్యే హార్మోన్ వల్ల గర్భాశయంలో ఫైబ్రాయిడ్స్ పెరుగుదలకు తోడ్పడే లోపలి పొర పెరగకుండా ఆగిపోతుంది. దాంతో రక్తస్రావం తగ్గిపోతుంది. చిన్న చిన్న ఫైబ్రాయిడ్స్ ఉండీ, రక్తస్రావం ఎక్కువగా ఉన్న వాళ్లు ఈ పరికరాన్ని ఎంచుకోవచ్చు. మెనోపాజ్ దశకు చేరువలో ఉండీ, గర్భాశయం చిన్నదిగానే ఉండీ, ఫైబ్రాయిడ్స్‌తో ఎటువంటి ఇతర అసౌకర్యాలేవీ లేనివాళ్లు మెడికల్ ట్రీట్మెంట్‌ను అనుసరిస్తూ, కొంత కాలం పాటు వేచి చూడవచ్చు. ఈ చికిత్సతో ఫలితం లేనప్పుడు, అంతిమంగా మాత్రమే సర్జరీని ఎంచుకోవాలి. ఫైబ్రాయిడ్స్ చాలా పెద్దవిగా ఉండి, గర్భాశయం 10 సెంటీమీటర్ల కంటే పెద్దదిగా ఉన్నప్పుడు మాత్రలతో పాటు, మెరీనా పరికరం కూడా పని చేయకపోవచ్చు. అలాంటప్పుడు సర్జరీ అవసరం పడుతుంది. సర్జరీ వద్దు అనుకునేవాళ్లు యుటెరిన్ ఫైబ్రాయిడ్ ఎంబొలైజేషన్‌ను కూడా ఎంచుకోవచ్చు. అలాగే ఎమ్మార్ఐ హైఫు ద్వారా ఫైబ్రాయిడ్లను కరిగించుకోవచ్చు. అయితే ఈ చికిత్స కూడా ఫైబ్రాయిడ్ ఏర్పడిన ప్రదేశం, పరిమాణాల మీదే ఈ చికిత్స ఫలితం ఆధారపడి ఉంటుంది.

# హ్యాపీ హ్యాపీ హార్మోన్స్



మనసు ఉరకలేయాలంటే శరీరంలో హ్యాపీ హార్మోన్లు సరిపడా ఉండాలి. ఈ హార్మోన్లను చురుగ్గా ఉంచాలంటే వాటిని ఉత్తేజితపరిచే పనులు చేయాలి. అవేంటంటే...

డోపమైన్‌దీన్ని రివార్డ్ రసాయనం అంటారు. మనల్ని మనం సంతోషపరుచుకోవడం ద్వారా ప్రతిఫలం రూపంలో ఈ హార్మోన్ ఉత్పత్తి అవుతూ ఉంటుంది. కాబట్టి ఈ హ్యాపీ హార్మోన్ కోసం. ఏదైనా పని సమర్థంగా ముగించాలి. ఏదైనా సెల్ఫ్ కేర్ యాక్టివిటీ (బ్యూటీ ట్రీట్మెంట్, వ్యాయామం)లో పాల్గొనాలి. ఆహారాన్ని ఆస్వాదించాలి. చిన్న చిన్న విజయాలను సెలబ్రేట్ చేసుకోవాలి. ఎండార్ఫిన్‌ఇది నొప్పి నివారిణి. ఈ హార్మోన్ ఉత్పత్తి కోసం.... గట్టిగా నవ్వాలి. ఎసెన్షియల్ ఆయిల్స్ వాడుకోవాలి. నవ్వు తెప్పించే కామెడీ షోలు చూడాలి డార్క్ చాక్లెట్ తినాలి. వ్యాయామం చేయాలి. సెరటోనిన్‌ఇది భావోద్వేగాలను అదుపులో ఉంచుతుంది. ఈ హార్మోన్ ఉత్పత్తి కోసం... ధ్యానం చేయాలి. పరిగెత్తాలి. ఎండ సోకనివ్వాలి. ప్రకృతిలో నడవాలి. ఈత కొట్టాలి. సైకిల్ తొక్కాలి. ఆక్సిటోసిన్‌దీన్ని లవ్ హార్మోన్ అంటారు. మనసును ఉల్లాసపరిచే ఈ హార్మోన్ ఉత్పత్తి కోసం...

పెంపుడు కుక్కతో ఆడుకోవాలి. పిల్లలతో ఆడాలి. నచ్చిన వారితో చేతులు కలపాలి. కుటుంబసభ్యులను హత్తుకోవాలి. అభినందించాలి.




# నేతి బీరకాయ బర్గర్



కావలసిన పదార్థాలు: పావ్ బాజీ బన్స్ – 4, నేతిబీరకాయ – 1 (సన్నని చెక్కు తీసి ముక్కలుగా కట్ చేయాలి), ఉల్లి తరుగు – అర కప్పు, పచ్చిమిర్చి తరుగు – 1 టీ స్పూను, కొబ్బరి తురుము – 1 కప్పు, పసుపు – చిటికెడు, తాలింపు దినుసులు – తగినన్ని, పెసర మొలకలు – అరకప్పు, వేరుశనగ నూనె – 2 టీ స్పూన్లు, (పెప్పర్, సాల్ట్‌తో వేసిన) ఎగ్‌వైట్ ఆమ్లెట్ – రెండు ముక్కలు

తయారుచేసేవిధానం: నూనెలో తాలింపు వేశాక ఉల్లి, మిర్చి, నేతిబీర తరుగు వేగించాలి. 5 నిమిషాలు మూత పెట్టి మగ్గించి పసుపు, ఉప్పు, కొబ్బరి తురుము కలిపి మరికొంత సేపు ఉంచి దించేముందు పెసర మొలకలు కలిపి దించేయాలి. బన్స్ లోపల కొంత భాగం తీసేసి, పెనంపై రెండు వైపులా కొద్ది క్షణాలు కాల్చి నేతిబీర మిశ్రమం కూరి ముక్కల మధ్యలో ఆమ్లెట్ పెట్టి బర్గర్ తయారుచేసుకోవాలి. పిల్లలు బాగా ఇష్టపడే స్నాక్ ఇది.

# చిలకడదుంప పాన్ కేక్

కావలసిన పదార్థాలు: మైదా– 1 కప్పు, గోధుమ పిండి– 1/4 కప్పు, ఉడికించి చిదుముకున్న చిలకడ దుంపలు– 1 కప్పు, పంచదార– 1/2 కప్పు, తేనె– 2 టేబుల్ స్పూన్లు, పాలు– 1 కప్పు, గుడ్లు– 2, దాల్చినచెక్క పొడి– 1/2 టీస్పూను, బేకింగ్ పౌడర్– 1 టీస్పూను, వెన్న– 3 టేబుల్ స్పూన్లు, నూనె– సరిపడా.

తయారీ విధానం: మైదా, గోధుమ పిండి, బేకింగ్ పౌడర్‌లను ఒక గిన్నెలో వేసి పాలుపోస్తూ జారుగా కలుపుకోవాలి. తరువాత గుడ్లు కూడా కొట్టి పోసి, చిలకడ దుంప గుజ్జు, వెన్న, తేనె, దాల్చినచెక్క పొడి, పంచదార చేర్చి బాగా గిలకొట్టుకోవాలి. పెనం వేడిచేసి ఒకటిన్నర టీస్పూను నూనె వేసి పెనం మొత్తం వ్యాపించేలా అటూ ఇటూ కదపాలి. తయారు చేసుకున్న పిండిని రొట్టెలా వేసి మూత పెట్టి ఉడికించుకోవాలి. ఒకవైపు ఉడికిన తరువాత మరో వైపు తిప్పి ఉడికించాలి. వెజిటేరియన్ వాళ్లు గుడ్లు వాడకుండా కూడా కూడా చేసుకోవచ్చు.




# మనలో నుంచి మేలుకొందాం..



మానవాళి కోసం ఏసు ప్రభువు శిలువను ఎక్కిన రోజు... తన మరణం ద్వారా ఒక ప్రేమ సందేశాన్ని, ఒక త్యాగ సందేశాన్ని ఆయన అందించిన రోజు... గుడ్ ఫ్రైడే. మరణయాతనతో శిలువపై ఉన్న క్రీస్తుతో ఈ రోజు ప్రతి విశ్వాసి మనసు విప్పిమాట్లాడతాడు. ఉపవాస ప్రార్థన చేస్తాడు. ఈ వారాన్నంతటినీ ‘పవిత్ర వారం’ అంటారు. మరణానికి ముందు రోజైన గురువారం ప్రభువు తన శిష్యుల పాదాలు కడగడం ఒక విశేష సందర్భం. గుడ్ ఫ్రైడే తరువాత... మూడవ రోజు... ఆదివారం పరిశుద్ధ విశ్రాంతి దినం. ఆ రోజున ఏసు పునరుత్థానుడు అవుతాడు. అదే ‘ఈస్టర్’. మనిషి ఎలా ఉండాలి అనే సందేశాన్ని ఏసు ప్రభువు వినిపించడమే కాదు, స్వయంగా చేసి చూపించాడు. త్యాగపూరితమైన విశాల భావాన్ని ఈ వారం మనకు బోధిస్తుంది. ‘ఈస్టర్’ అంటే తిరిగి రావడం. పతనావస్థ నుంచి పునరుత్థానం కావడం. మరణించి, మళ్ళీ సజీవంగా లేవడం. ఎండిన విత్తనాన్ని చీల్చుకుంటూ, కొంగొత్త చివురై మొక్క మొలకెత్తడం. గతించిన పాత జీవితం నుంచి కొత్తగా పుట్టడం. కలువరిగిరి శిలువ మీద గుడ్ ఫ్రైడే నాడు ప్రాణాలు విడిచిపెట్టిన క్రీస్తు మూడో రోజున... ఈస్టర్ నాడు తిరిగి లేచాడు. ఇదో అద్భుతం. కానీ ‘ఈస్టర్ అంటే ఇంతే’ అనుకుంటే అంతకన్నా మూర?త్వం మరొకటి లేదు. మన పతనావస్థను గుర్తించి జీవితాన్ని సమన్వయం చేసుకోకపోయినా, మన తప్పులు సరిదిద్దుకోకపోయినా, ఇతరులకు ఆదర్శంగా మెలగకపోయినా... క్రీస్తు త్యాగానికీ, ఈస్టర్ సందర్భానికీ అర్థం లేదు. ఏసు క్రీస్తు పేరు వినగానే గుర్తుకు వచ్చేవి ఆయన అనుభవించిన శిక్షలు. అవి ఆయనకు అన్యాయంగా విధించినవి. పునరుత్థానం వెనుక జరిగిన కథలో క్రీస్తు పడిన శ్రమలు ఉన్నాయి. ఎన్నో నిందలను ఆయన భరించాడు. ‘పడ్డవాడు ఎప్పుడూ చెడ్డవాడు కాడు’ అనే నానుడిని నిజంచేస్తూ... నిందల్లోంచే నిరుపమాన ప్రశంసా కాంతి పెల్లుబికి వస్తుందనే సందేశాన్ని ఇచ్చాడు. ఏసు ప్రభువు ఒక సాధారణ మానవుడిగా వుట్టాడు. కానీ మానవుడు చేయగలిగేవన్నీ చేశాడు. మానవాతీత శక్తులను ప్రకటించాడు. వాటిని ఆయన చేసింది తన ఔన్నత్యాన్ని ప్రకటించుకోవడానికో, తన ఉనికిని చాటుకోవడానికో కాదు. తనపై అపనమ్మికను తొలగించడానికీ... విశ్వాసాన్నీ, ఆత్మవిశ్వాసాన్నీ పెంపొందించడానికీ మాత్రమే. అయితే, అంధులకు చూపు తెప్పించడం. నడవలేని వాళ్ళను నడిపించడం. మూగవారితో మాట్లాడించడం, నీటిపై నడవడం, కుష్టు వ్యాధిని నయం చెయ్యడం. మరణించిన వారిని బతికించడం... ఇవన్నీ ఆయనలోని దైవత్వాన్ని చాటిచెప్పేవే. దేన్నీ మూఢంగా నమ్మవద్దనీ, హేతుబద్ధమైన దృక్పథంతో సాగాలనీ, మనిషిని మనిషిగా చూడాలనీ ఏసు ప్రభువు చేసిన బోధలు ఆనాటి రోమన్ పాలకులకు తిరుగుబాటులా కనిపించాయి. చిన్న చిన్న మాటల్లో ఆయన ఇచ్చిన సందేశాలు వాళ్ళకు హడలెత్తించాయి. ఆయనను వారు దోషిగా చిత్రీకరించారు. ఆశ్చర్యమేమిటంటే, క్రీస్తుకు విరోధి ఇయన హేరోదు “ఈ నిర్దోషికి శిక్ష విధించిన పాపం నాకు ఎప్పుడూ అంటకుండా ఉండుగాక!” అంటూ చేతులు కడిగేసుకున్నాడు. కానీ ఆయన స్వీయమతానికే చెందిన ఛాందసులు రాచరికంతో కలిసి కుట్ర పన్నారు, దేశ ద్రోహ నేరం మోపారు. మరణ శిక్ష విధించేలా చేశారు. రాజాజ్ఞ ప్రకారం... సైనికులు క్రీస్తును చిత్రవధ చేసి చంపారు. అలాంటి దారుణమైన మరణం నుంచి ఆయన ప్రాణాలతో తిరిగి లేచాడు.

# విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ప్లాంటేషన్ ప్రోగ్రామ్





పలనాడు జ్యోతి – చేబ్రోలు: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నారాకోడూరులోని సీఎంఎస్ చిల్డ్రన్ హోమ్‌లో ప్లాంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీఎంఎస్ చిల్డ్రన్ హోమ్‌లో మొక్కలు నాటడంతో పాటు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు, బుక్స్, టవాళ్లు, ఇతర విద్యాసామాగ్రిని అందజేసామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కలిగించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొక్కల ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహించామన్నారు.

ఎన్ఎస్ఎస్ అనేది యువతలో సామాజిక బాధ్యతలు పెంచే ముఖ్యమైన పాత్రను పోషిస్తుందన్నారు. అంతేకాకుండా దేశంలో యువతకు సేవా కార్యాలయాలపై అవగాహన కలిగేలా, సామాజిక చైతన్యం పెంచే మార్గంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంటూరు నందు 19 వ బ్యాచ్ శిక్షణ తరగతులు ప్రారంభం

పలనాడు జ్యోతి – గుంటూరు – ఏపీ స్టేట్ బ్యూరో : ది.01.04.2025 న గుంటూరు పార్లమెంట్ పరిధిలోని ఏ.పి.యస్.ఆర్.టి.సి. హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ స్కూల్, గుంటూరు నందు 19 వ బ్యాచ్ శిక్షణ తరగతులను షేక్ అబ్దుల్ సలామ్, ప్రిన్సిపాల్ ప్రారంభించినారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధి గా యం.రవికాంత్,గుంటూరు జిల్లా ప్రజా రవాణా అధికారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా యం.రవికాంత్,గుంటూరు జిల్లా ప్రజా రవాణా అధికారి మాట్లాడుతూ ఏ.పి.యస్.ఆర్.టి.సి. హెవీ డ్రైవింగ్ స్కూల్ లో 25 సంవత్సరముల అనుభవం కలిగిన ఎస్ ది ఐ లచే నాణ్యమైన శిక్షణను అందిస్తున్నారు, శిక్షణ పొందే అభ్యర్థులు రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని, డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడరాదని, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని, శిక్షణ ఇచ్చే వారు చెప్పే ఇంధనం పొదుపు చేయు డ్రైవింగ్ అలవాట్లను అలవర్చుకొని తదనుగుణంగా ఇంధనం పొదుపు చేసి అధికారుల ప్రశంసలు పొందగలరని సూచించారు. డ్రైవింగ్ తరగతులకు ప్రతిరోజు హాజరై, డ్రైవింగ్ చేసే సమయంలో సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ ప్రమాద రహిత డ్రైవింగ్ చేయాలని సూచనచేసినారు. హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ స్కూల్, గుంటూరు ప్రిన్సిపల్ యస్.కె.అబ్దుల్ సలామ్ మాట్లాడుతూ ఆర్.టి.సి. హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ స్కూల్ నందు శిక్షణ పొందడం హర్షించతగిన విషయముగా తెలిపారు. ప్రతిరోజు ఒక గంట వాహనం యొక్క వివిధ భాగాల గురించి వాటి పనితీరు గురించి, వివిధ రకాల రోడ్ల గురించి, రోడ్ల పైన ఉండే రోడ్డు సిగ్నల్ సూచీకల మార్క్ ల గురించి, రోడ్లకు



సంబంధించిన సిగ్నల్ బోర్డుల ప్రాధాన్యత గురించి వివరించినారు. ఎదురుగా వచ్చే వాహనాలను గమనిస్తూ ఎటువంటి ప్రమాదములు జరగకుండా చూసుకోవలసినదిగా పలు సూచనలు చేసినారు మరియు ఘాట్ రోడ్డునందు కూడా ఎటువంటి భయం లేకుండా నడుపుటకు శిక్షణ ఇచ్చుచున్నట్లుగా తెలియజేసియున్నారు. హెవీ డ్రైవింగ్ శిక్షణ పొందిన డ్రైవర్లకు ఉపాధి అవకాశములు కలుగుచున్నవని, సదరు డ్రైవర్లు 108 వాహనములలో, ఏ.పి.యస్.ఆర్.టి.సి. లో ఆన్ కాల్ డ్రైవర్ లుగా, హైర్ బస్ డ్రైవర్లుగా పనిచేయుచు కుటుంబ పోషణ చేసుకొనుటకు అవకాశములు ఉన్నవని తెలిపారు.20 వ బ్యాచ్ కు ప్రవేశములు పొందగోరు డ్రైవర్లు ఈ నెంబర్ 8897371003, 6281104921 లను సంప్రదించగలరు.

# సెంట్రల్ డెల్టాకు గుండెకాయ లొల్ల లాకుల సిస్టమ్

## వాటి ఆధునికీకరణకు అందరూ కృషి చేయాలి

## నియోజకవర్గ డిస్ట్రిబ్యూటరీ,సాగునీటి సంఘాల సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు

## సమావేశంలో పాల్గొన్న డీసీ చైర్మన్ గుబ్బల,వైస్ చైర్మన్ కరుటూరి,ఇరిగేషన్ అధికారులు,కమిటీల చైర్మెన్ లు



అమలాపురం పలనాడు జ్యోతి ఏప్రియల్ :సెంట్రల్ డెల్టాకు సాగునీరు అందించడంలో ఆనాడు అపరభగీరథుడు కాటన్ మహాశయుడు నిర్మించిన లొల్ల లాకుల సిస్టమ్ గుండెకాయ లాంటిదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు.ఆత్రేయపురం లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేసిన వాటర్ డిస్ట్రిబ్యూటరీ,సాగునీటి సంఘాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి లేని మన జిల్లా వాసులంతా వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నామని అన్నారు.సాగునీటిపై ఆధారపడి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవడం ప్రధానమైన లొల్ల లాకుల ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,సంబంధిత శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ను ప్రత్యేకంగా కోరడం జరిగిందని,మన జిల్లా ఇంచార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఇందుకు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు.తద్వారా వ్యవసాయం అభివృద్ధి చెందితే రైతులు బాగుపడతారని, రైతాంగం పై ఆధార పడిన అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందన్నారు.అలాగే మరో ప్రక్కన టూరిజంకు అనువుగా ఉన్న ప్రాంతాలు మన కోనసీమలో చాలా ఉన్నాయని ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని కూడా ముఖ్యమంత్రిని ఆయా శాఖ మంత్రిని కోరడం జరిగిందని అందుకు అనుగుణంగా అడుగులు కూడా పడుతున్నాయని వివరించారు.ఈ అభివృద్ధి కోసం నా వంతు సంపూర్ణ కృషి చేస్తానని అలాగే రైతుల సమస్యల పట్ల కమిటీల చైర్మెన్ లు పని చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు సూచించారు.జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,గోదావరి సెంట్రల్ డెల్టా చైర్మెన్ గుబ్బల శ్రీనివాస్,వైస్ చైర్మెన్ కరుటూరి నరసింహారావు,ఆకుల రామకృష్ణ,కేవీ సత్యనారాయణ రెడ్డి,ఇరిగేషన్ అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఇటీవల కొత్తపేట నియోజకవర్గంలో చైర్మెన్ లుగా ఎన్నికైన అందరినీ సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక పెన్షన్ పంపిణీ - దుర్గిలో జిల్లా కలెక్టర్ పర్యటన



పల్నాడు జిల్లా :పలనాడు జ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా నెలవారి పింఛన్ల పథకంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు దుర్గి మండలంలో పర్యటించి స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు అందించే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గబ్రు నాయక్, మండల రెవెన్యూ అధికారి ఫణి కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిట్ బ్యూటీ నడుము నాభి అందాలతో మతి పోగొడుతోంది బాబోయ్




ఇచట వాహనాలు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయిన అందాల ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి 2022 లో హిట్ 2 తో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం తమిళ సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు తెలుగు లో మరిన్ని సినిమాలు చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ అందాల ముద్దుగుమ్మ 2018 సంవత్సరంలో ఫెమినా మిస్ ఇండియా గా ఎంపిక అయిన విషయం తెల్సిందే. అందాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు ఎక్కువ శాతం హీరోయిన్స్ గా రాణించలేకపోయారు. కొద్ది మంది మాత్రమే బాలీవుడ్ లో సెటిల్ అయ్యారు. ఇప్పుడు వారిలో మీనాక్షి చౌదరి కూడా నిలిచింది. మీనాక్షి చౌదరి సినిమాల్లో అందాల విందు చేసినా చేయకున్నా సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో అందాల విందు చేస్తూ ఉంటుంది. క్లీ వేజ్ షో మొదలుకుని థైస్ ఎక్స్ పోజ్ చేస్తూ నడుము నాభి అందాలను చూపించే వరకు అన్ని విషయాల్లో కూడా ఆమె ముందు ఉంటుంది అంటూ గత ఫొటోలు చూస్తే అర్థం అవుతుంది. తాజాగా మరోసారి మీనాక్షి ఈ ఫొటోలో నడుము నాభి అందాన్ని చూపిస్తూ కుర్రకారును రెచ్చగొడుతోంది. ఇక ఈ అమ్మడి యొక్క క్లీ వేజ్ షో కు మతిపోయినంత పని అవుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ స్థాయిలో అందాల విందు చేస్తే బాలీవుడ్ లో భవిష్యత్తులో చక్రం తిప్పడం ఖాయం అంటూ మీనాక్షి చౌదరి గురించి నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# తమన్నాని ఇంకా వదలట్లేదు..!




బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫాం కొనసాగిస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. అమ్మడు ఇప్పటికి కూడా వరుస సినిమాలు చేస్తూ ఫ్యాన్స్ ని అలరిస్తుంది. త్వరలో ఓదెల 2 తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న తమన్నా అటు బాలీవుడ్ లో కూడా అవకాశాలు అందుకుంటుంది. లేటెస్ట్ గా అమ్మడు బీ టౌన్ క్రేజీ సీక్వల్ లో స్పెషల్ సాంగ్ ఆఫర్ అందుకుందని టాక్. బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. డబ్బు తీసుకుని డేట్స్ ఇవ్వలేదంటూ హీరోపై నిర్మాణ సంస్థ ఫైర్ సౌత్ లో కూడా తమన్నా చాలా స్పెషల్ సాంగ్స్ చేసింది. స్టార్ హీరోయిన్ గా ఉంటూ ఐటం సాంగ్స్ చేసిన హీరోయిన్స్ లో తమన్నా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంది. అదే విధంగా ఇప్పటికీ బాలీవుడ్ లో తమన్నా స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. అజయ్ దేవగన్ రైడ్ 2లో తమన్నా సాంగ్ స్పెషల్ ఎట్రాక్షన్ కాబోతుందని తెలుస్తుంది. ఐతే సినిమాలో ఈ సాంగ్ ను విజయ్ గంగూలి కంపోజ్ చేసినట్టు తెలుస్తుంది. తమన్నా చివరగా బాలీవుడ్ లో స్త్రీ 2 లో స్పెషల్ సాంగ్ చేసింది. రైడ్ 2 లో మరోసారి అమ్మడు తన సాంగ్ తో సర్ ప్రైజ్ చేయనుంది. రైడ్ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఆ సినిమా సీక్వె తో మరో క్రేజీ అటెంప్ట్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాను రాజ్ కుమార్ గుప్తా డైరెక్ట్ చేశారు. సినిమా మే 1న రిలీజ్ ప్లాన్ చేశారు. రైడ్ సినిమాను తెలుగులో రవితేజ మిస్టర్ బచ్చన్ గా రీమేక్ చేశాడు. కానీ ఆ సినిమా తెలుగు ఆడియన్స్ ని మెప్పించలేకపోయింది. ఐతే రైడ్ 2 సినిమాను తెలుగులో రీమేక్ చేసే ఛాన్స్ లు ఉన్నాయా అంటే కష్టమే అన్నట్టు పరిస్థుతులు కనబడుతున్నాయి. ఐతే రిలీజ్ తర్వాత నిజంగానే పాయింట్ బాగుంటే సినిమా చేసే ఛాన్స్ లు ఉండొచ్చు. ఇక కెరీర్ పరంగా తమన్నా మాత్రం వచ్చిన ఏ చిన్న ఛాన్స్ ని వదలట్లేదు. ఐతే కెరీర్ ఇలా ఉంటే అమ్మడు పర్సనల్ లైఫ్ లో రియల్ జోడీని ఫిక్స్ చేసుకుందని వార్తలు రాగా.. మళ్లీ వారి మధ్య దూరం పెరిగిందని టాక్. ఏది ఏమైనా 20 ఏళ్లుగా నటిగా తనను తాను ప్రూవ్ చేసుకుంటూ సక్సెస్ ఫుల్ కెరీర్ సాగిస్తుంది తమన్నా.

# సెల్ఫీ క్వీన్ ఊర్వశి భంగిమ కిల్లింగ్



ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. నిరంతరం ఏదో ఒక ప్రత్యేక విషయంతో ఊర్వశి వార్తల్లో నిలుస్తోంది. ఇంతకుముందు వివాదాస్పద వ్యాఖ్యలతో లేదా ఐటమ్ నంబర్లతో వెబ్ లో చర్చగా మారింది. ఇటీవల వరుస ఫోటోషూట్లతో చర్చల్లోకొస్తోంది. తాజాగా ఊర్వశి రౌతేలా తన బిజీ షెడ్యూల్ నుండి కొంత సమయం తీసుకుని పేదలకు ఆహారం అందించే ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. ఆకలితో ఉన్నవారికి జిలేబీ వడ్డిస్తున్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది. ఊర్వశి భారీ సంఖ్యలో ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసింది. ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. ఊర్వశి నాభి అందాలను ఆవిష్కరించిన తీరు ఆకట్టుకోగా పలుచోట్ల ముత్యాలతో అలంకరణ మతులు చెడగొట్టింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. డాకు మహారాజ్ విజయంతో ఊర్వశి ప్రస్తుతం మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ వెల్కమ్ 3 తో బిజీగా ఉంది. అహ్మద్ ఖాన్ దర్శకత్వంలో రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో అక్షయ్ కుమార్, రవీనా టాండన్, దిశా పటాని, సునీల్ శెట్టి, లారా దత్తా, బాబీ డియోల్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, పరేష్ రావల్, అర్షద్ వార్సీ, రాజ్‌పాల్ యాదవ్, జానీ లివర్, శ్రేయాస్ తల్పాడే, తుషార్ కపూర్ తదితరులు నటిస్తున్నారు. ఈ సిరీస్ లో మొదటి చిత్రం దీని తర్వాత 2015లో వెల్కమ్ బ్యాక్ వచ్చింది. దీనితో పాటు ఊర్వశి వివేక్ చౌహాన్ నటించనుంది.




# దేవకన్యలా.. మిత్రవిందగా.. బేబీ లుక్కు అదిరింది..



! అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ బేబీతో హీరోయిన్ గా సూపర్ హిట్ అందుకున్న భామ వైష్ణవి చైతన్య. అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. ఐతే సెకండ్ మూవీగా చేసిన లవ్ మీ సినిమా మాత్రం ఫెయిల్ అయ్యింది. అయినా సరే అమ్మడు ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ తో జాక్ సినిమా చేస్తుంది వైష్ణవి చైతన్య. ఆ సినిమాలో సిద్ధు తో మంచి రొమాంటిక్ ఎంటర్టైనర్ గా సినిమా చేస్తున్నట్టుగా ఉంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కాబట్టి వైష్ణవి చైతన్య లక్కీగా ఫీల్ అవుతుంది. ఇక సినిమాలతో పాటు సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో అలరిస్తుంది వైష్ణవి చైతన్య. రకరకాల ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ ని మెప్పిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు దేవకన్యగా మారి ఫోటో షూట్ చేసింది. పండగ వైబ్ ని మరింత పెంచేలా వైష్ణవి లుక్ ఉంది. ముఖ్యంగా ఒక మహారాణి లుక్ తో కనిపిస్తుంది వైష్ణవి చైతన్య. ఈ ఫోటోలు చూసిన చాలామంది మగధీరలో మిత్రవిందకు ఏమాత్రం తీసిపోదనేలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. నిజమే అమ్మడి ఫోటో షూట్ ప్లానింగ్స్ ఎవరు ఇస్తున్నారో కానీ యువరాణి గెటప్ లో వైష్ణవి నిజంగానే దేవకన్యలానే కనిపిస్తుంది.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)